జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

కావలెను
రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.
ప్రతి వాలంటీర్ కు
నెలకు Rs.25,000/-
Salary ఇవ్వబడును.
విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.
ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా
మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.
లేదా ఈ క్రింది నెంబర్
7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 354 విశాఖపట్నం | సోమవారం 21 ఆగష్టు 2023 | 8 పేజీలు | వెల : 5.00

# ఉపాధి వేతనాలకు 'హామీ' ఏది ?



## అనుసంధానం సాకుతో నిరాకరణ
## జాబ్ కార్డుల తొలగింపుతో ఇబ్బందులు
## ప్రామాణీకరణలోనూ సమస్యలు
## తగ్గుతున్న బడ్జెట్ కేటాయింపులు

న్యూఢిల్లీ : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద దక్షిణాది రాష్ట్రాలకు చెందిన 20.8 లక్షల మంది కార్మికులు క్రియాశీలకంగా పని చేస్తున్నప్పటికీ వారికి సకాలంలో వేతనాలు అందడం లేదు. దీనికి కారణం...వారి జాబ్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు ఆధార్ ఆధారిత చెల్లింపుల వ్యవస్థ (ఎబిపిఎస్)తో అనుసంధానం కాకపోవడమే. వేతనాలు పొందాలంటే వారికి ఈ అనుసంధానం తప్పనిసరి. దక్షిణాది రాష్ట్రాలలో ఉపాధి పథకంలో మొత్తం 3.57 కోట్ల మంది లబ్ది పొందుతుండగా వారిలో 3.36 కోట్ల మంది ఎబీపీఎస్‌తో అనుసంధానమయ్యారు. ఈ నెల 17 నాటికి ఇంకా 20.8 లక్షల మంది కార్మికుల జాబ్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు ఈ వ్యవస్థతో అనుసంధానం కాలేదు. దీంతో వారికి వేతనాలు అందలేదు. దేశంలో ఎబిపిఎస్ కింద అర్హత పొందిన కార్మికుల సంఖ్య అధికంగా ఉన్న ఆరు రాష్ట్రాలలో దక్షిణాదికి (మిగతా 6లో..)



## ఇకపై.. బహుజన పోరాటం
# అధికారం కోసమే...

- బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా త్వరలో వస్తున్న నూతన రాజకీయ పార్టీ
- లక్షల్లో జనాభా ఉన్నా నేటి వరకు అసెంబ్లీ మెట్లెక్కని కులాలకు నూతన రాజకీయ పార్టీ తోనే న్యాయం...
- కులం సర్టిఫికెట్ కూడా తీసుకోలేని దౌర్భాగ్యం ఇంకెన్నాళ్లు...
- పార్స్ ఆధ్వర్యంలో రానున్న నూతన రాజకీయ పార్టీ కార్యకర్తల అవగాహన కార్యక్రమంలో పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి): ఇంకెన్నాళ్లు సమస్యల కోసం పోరాటం చేస్తామని, ఇకనుండి అధికారం కోసం పోరాటం చేద్దామని అందుకోసమే త్వరలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి(పార్స్)ఆధ్వర్యంలో నూతన రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు తెలిపారు. ఆదివారం లక్డికాపూల్ లోని డిక్కీ కార్యాలయం లో జరిగిన పార్స్ ఆధ్వర్యంలో రానున్న నూతన పార్టీ కార్యకర్తల అవగాహన కార్యక్రమంలో సామాజికవేత్త అబ్దుల్ సత్తార్, ఆలిండియా ముస్లిం రిజర్వేషన్ పోరాట సమితి నాయకుడు డాక్టర్ ఇస్లాముద్దీన్, బహుజన నాయకుడు రఘు తో కలిసి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడున్న పార్టీ లలో ఏ ఒక్క పార్టీ కూడా బహుజనులకు సంబందించిన ఏ ఒక్క సమస్యల పరిష్కారం కోసం పనిచేయట్లేదని లక్షల్లో జనాభా ఉన్నా నేటి వరకు అసెంబ్లీ మెట్లెక్కని కులాలకు న్యాయం ఒక్క నూతన పార్టీ తోనే దొరుకుతుందని అన్నారు.మన సమస్యలను పట్టించుకోని పార్టీ ల చుట్టూ ఇంకెన్ని రోజులు తిరుగుతూ యాచించడం మానుకోవాలని, మన సమస్యలు మనమే తీర్చుకునేలా నూతన రాజకీయ పార్టీ ఆవిర్భావం కానున్నట్లు ఆయన తెలిపారు. (మిగతా 6లో..)

# ఏపీలో ఘోర రోడ్డు ప్రమాదం..
## పాడేరులో లోయలో పడ్డ ఆర్టీసి బస్సు..



పాడేరు: ఏపీలో బస్సు ప్రమాదం చోటు చేసకుఉంది. అల్లూరి జిల్లా పాడేరు ఘాట్‌లో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అదుపు తప్పి బస్సు లోయలో పడిపోవడంతో ఇద్దరు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ బస్సులో 30 మంది వరకు ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. చోడవరం నుంచి పాడేరు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఈ ప్రమాదానికి గురైంది. 15 మందికి పైగా తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది.

**చెట్టును తప్పించబోయి..**
పాడేరు వెళ్తున్న ఈ బస్సు ఘాట్ రోడ్డు వద్దకు రాగానే బస్సు డ్రైవర్ ఓ చెట్టు కొమ్మను తప్పించబోతుండగా, బస్సు లోయలోపడినోయినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న సమీప గ్రామస్తులు వెంటనే హుటాహుటిన క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. లోయలో పడిపోయిన బస్సు 100 అడుగుల లోయలో చెట్లలో చిక్కుకుపోయింది. ఘటన స్థలంలో సహాయక చర్యలు ముమ్మరంగా జరుగుతున్నాయి.

**పాడేరు బస్సు ప్రమాదంపై సీఎం దిగ్భ్రాంతి**
అల్లూరి బస్సు ప్రమాదంపై ఏపీ సీఎం వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అల్లూరి, అనకాపల్లి, విశాఖ జిల్లా కలెక్టర్లకు జగన్ ఆదేశాలు జారీ చేశారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం అందించేలా చర్యలు చేపట్టాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు తోడుగా నివాలని అన్నారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయక చర్యలు అందాలని ఆదేశించారు.

### పాడేరులో ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ఏపీ సర్కారు

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఘాట్ రోడ్డులో ఆర్టీసీ బస్సు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ఏపీ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారికి ఒక్కొక్కరికి రూ. 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించినట్లు మంత్రి అమర్నాథ్ తెలిపారు. ప్రమాదంలో అంగవైకల్యానికి గురైతే రూ.5 లక్షలు, గాయాల పాలైన వారికి ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ప్రకటించినట్లు మంత్రి అమర్నాథ్ వెల్లడించారు. పాడేరులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పాడేరు ఘాట్ రోడ్ వ్యూ పాయింట్ వద్ద ఆర్టీసీ బస్సు బోల్తా పడింది. చెట్టుని తప్పించబోయి ఆర్టీసీ బస్సు లోయలో పడిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, పలువురికి తీవ్ర గాయాలయ్యాయి.

# చంద్రబాబుతో భేటీ అయిన యార్లగడ్డ..
## మరి దుట్టా దారెటు.. గన్నవరంలో హాట్ డిస్కర్షన్..



హైదరాబాద్: ఉమ్మడి కృష్ణాజిల్లాలోని గన్నవరం రాజకీయాలు రోజు రోజుకు మరింత ఆసక్తికరంగా మారుతున్నాయి. యార్లగడ్డ వెంకట్రావు.. టీడీపీ అధినేత చంద్రబాబుతో హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. ఈ క్రమంలో యార్లగడ్డకు సన్నిహితంగా ఉండే దుట్టా రామచంద్రరావు దారెటు అన్న దానిపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. అయితే, ఇప్పటికే దుట్టా అనుచరులు యార్లగడ్డ వెంట నడుస్తున్నారు. దుట్టా రామచంద్రరావు మాత్రం ఇప్పటికీ వైసీపీలోనే ఉన్నారు. వైసీపీలోనే కొనసాగుతారన్న టాక్ కూడా వినిపిస్తుంది. పార్టీ మారడానికి సంబంధించి ప్రస్తుతానికి దుట్టా నుంచి మాత్రం బహిరంగంగా ఎలాంటి ప్రకటన రాలేదు.గన్నవరంలో యార్లగడ్డ వెంకట్రావు తన అనుచరులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం బలప్రదర్శనకు వేదికగా మారింది. గత ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత జరిగిన పరిణామాలను కార్యకర్తల సమావేశంలో ప్రస్తావించిన ఆయన.. తమను ఓడించిన వ్యక్తితోనే సంధి ఏంటంటూ ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై తీవ్ర విమర్శలు చేశారు. అదే సమావేశంలో చంద్రబాబు అపాయింట్‌మెంట్ ఇస్తే కలుస్తానన్నారు. ఈ క్రమంలోనే ఆదివారం నాడు యార్లగడ్డ వెంకట్రావు చంద్రబాబును హైదరాబాద్‌లో కలిశారు. అయితే, వీరి భేటీలో ఏయే అంశాలు ప్రస్తావనకు వస్తాయన్నది ఇంట్రెస్టింగ్‌గా మారింది. అయితే, యార్లగడ్డ టీడీపీలో చేరిక దాదాపు కన్ఫామ్ అయ్యింది. ఈ నెల 22న నారా లోకేష్ సమక్షంలో ఆయన టీడీపీలో జాయిన్ అవుతున్నారు. గత ఎన్నికల్లో తనపై గెలిచిన వల్లభనేని వంశీ.. వైసీపీలో చేరడంతో యార్లగడ్డకు నియోజకవర్గంలో ప్రాధాన్యత తగ్గింది. ఓటమి తర్వాత ఆయనకు కేడీసీసీ చైర్మన్ పదవి ఇచ్చినప్పటికీ నియోజకవర్గంలో వైసీపీ నుంచి పోటీ చేసే అవకాశం లేకుండా పోయింది. దీంతో యార్లగడ్డ వెంకట్రావు టీడీపీలో చేరేందుకు సిద్ధమయ్యారు. గత ఎన్నికల్లో యార్లగడ్డ వెంకట్రావు కేవలం 990 ఓట్ల తేడాతో మాత్రమే ఓడిపోయారు. ఆ తర్వాత వల్లభనేని వంశీ టీడీపీని వీడి వైసీపీ గూటికి చేరడంతో నియోజకవర్గంలో పరిస్థితి యార్లగడ్డ వర్సెస్ వల్లభనేనిగా మారింది.

ఆంధ్రా & తెలంగాణ రాష్ట్రాల పరిధిలో ఉన్న మండలాలలో పొలిటికల్ లీడర్స్, ప్రామినెంట్ లీడర్స్ మరియు ఎన్జీవోస్‌ల నుండి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల మీద ఒక 3 నిమిషాల నిడివిగల బైట్ తీసుకుని పంపించగల సత్తాఉండి, స్వంత ద్విచక్ర వాహనం, హెచ్.డి. క్వాలిటీ ఉన్న స్మార్ట్ ఫోన్ కలిగిన అభ్యర్థులు కావలెను.
వేతనం : 15,000/- P.M. + TA DA Actual
Forward applications through WhatsApp to the following no
AP Contact
9441503772, 9000621111
TS Contact
9154958315,8886022523
మాస్టర్ కీ TV ఛానల్
Sneha TV
NEWS IS RIGHT

# అర్హులైన ఒక్క ఓటును కూడా తీయనివ్వం

## విస్తృతస్థాయి సమావేశంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

**జీవితంలో తప్పు చేయాలంటే భయపడాలి**

**వైసీపీకి ఓటమి భయంతో అలజడి**

**అధికార కుట్ర పై ఓటరు పక్షాన పోరాడుతా**

**పర్చూరు నుండి 25 వేల మెజార్టీతో పసుపు జెండా ఎగరేస్తాం**

**టిడిపి నాయకులు అప్రమత్తంగా ఉండాలి**





పర్చూరు, ఆగష్టు 20, ప్రజా పాలన : ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని గాలికొదిలేసి, సహజ వనరులను దోచుకుం టున్న, జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, ప్రజలు ఓట్లు తనకు వెయ్యరని నిర్ధారించుకొని, భారీగా ఓట్లు తొలగించేందుకు కుట్ర చేస్తున్నారని, అర్హులైన ఒక్క ఓటును కూడా తీయనిచ్చే ప్రసక్తే లేదని, అక్రమంగా తప్పు చేయాలంటే , ఎవరైనా భయపడేలా ప్రజా స్వామ్యయుతంగా పోరాటం చేస్తామని, అక్రమాలకు పాల్ప డిన ఎవ్వరిని వదిలే ప్రసక్తే లేదని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఇసుక దర్శిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, ఆదివారం పర్చూరు నియోజక వర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే ఏలూరి మాట్లాడుతూ, వైసిపి అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుండి, దోపిడీకి తెరలేపారని, ఇసుకను సంవత్సరంపాటు దొరకకుండా చేసి, విపరీతంగా ధర పెంచారని విమర్శించారు. ప్రభుత్వమే మద్యం దుకాణాలు తెరచి, తమ సొంత బ్రాండ్లను అధిక ధరకు విక్రయిస్తూ, కోట్లాది రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. చివరకు గంజా యి, డ్రగ్స్, కొకైన్ వంటి విష పదార్థాల వ్యాపారం నిర్వహి స్తూ, యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నారని మండి పడ్డారు. వైసిపి ప్రభుత్వంపై ప్రజల పూర్తి వ్యతిరేకతను గమనించిన జగన్ రెడ్డి, ప్రజల ఓట్లతో తిరిగి అధికారంలోకి రాలేమని భావించి, రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి సానుభూతి పరు ల ఓట్లను తొలగించేందుకు, భారీ కుట్రకు తెరలేపారన్నారు. పర్చూరు నియోజకవర్గంలో దొంగ ఓట్లు ఉన్నాయని, గత మూడునెలలుగా ప్రచారం చేసి, నేడు 10వేల ఓట్లు తొలగించేం దుకు, కుట్ర చేస్తున్నారని పేర్కొ న్నారు. ఒక వ్యక్తి ఫారం 7 లు తమ ఫోన్ నెంబర్ తో,కేవలం 5 మాత్రమే దరఖాస్తు చెయ్యాల ని, కానీ ప్రస్తుతం ఒకే వ్యక్తి వందల సంఖ్యలో దరఖాస్తు చేయడం జరిగిందన్నారు. ఈ సంఖ్య మరో రెండురోజుల్లో ఇంకా పెరిగే అవకాశం ఉందని, పోలీసులే బిఎల్వోలతో దరఖాస్తు చేయించడం దారుణమన్నారు.
ు అధికార కుట్రలను తిప్పి కొడతా. గత నెలరోజులుగా జరుగుతు న్న వైసిపి కుట్రల పట్ల, తాను అప్రమత్తంగానే ఉన్నానని, ఇప్పటికే రెండుసార్లు పూర్తి ఆధారాలతో, కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాని ఫోన్లో వివరించడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికలలో అర్హులైన ప్రతి ఒక్కరికి, ఓటు హక్కు ఉండి తీరుతుందని, దీనికోసం ప్రజల పక్షాన పోరాటానికి, తా ను సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. ప్రజాస్వా మ్యంలో ఓటు హక్కే బ్రహ్మాస్త్ర మని, మంచి నాయకులకు అండగా ఉండేందుకు, దుర్మార్గ నాయకులకు బుద్ధిచెప్పేందుకు, ప్రజలకు ఓటు హక్కే ఆయుధం అన్నారు. అటువంటి ఓటు హ క్కు వైసిపి కుట్రలతో ప్రమాదం లో పడిందన్నారు. టిడిపినాయ కులు, కార్యకర్తలు ఓటర్ల అప్ర మత్తంగా ఉండి, సరైన ధృవప త్రాలతో కుట్రలను ఎదుర్కొని, ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అఖం డ విజయానికి కృషి చేసి, చంద్ర బాబును మరోసారి ముఖ్యమం త్రి ని, చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పర్చూ రు నుండి టిడిపికి 25వేల మెజార్టీ తో, పసుపు జెండాను ఎగరేయటం ఖాయమని, ఎమ్మె ల్యే ఏలూరి సాంబశివరావు ఆత్మవిశ్వా సాన్నివెలిబుచ్చారు. ఓటర్ల తొలగిం పులో అక్రమా లకు పాల్పడిన, ప్రతి ఒక్కరికి బుద్ధి చెప్పక తప్పదన్నారు. రూల్స్ కు వ్యతిరేకంగా పనిచే స్తే, ఎంతటి వారికైనా శిక్ష తప్ప దని, అర్హుల కోటాలో తొలగించ కుండా, ఎక్కడికైనా వెళ్తామని వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నా రు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి న, ఇంతటి దుర్మార్గపు ఘటన దేశ చరిత్రలో లేదన్నారు. న్యా య పరంగా పోరాటం చేస్తాం, నిబంధన నిబంధనలకు విరు ద్ధంగా వ్యవహరించిన వారిపై, చర్యలు తీసుకునే వరకు వెన కడుగు వేసేదేలేదన్నారు. తొలు త ఎమ్మెల్యే ఏలూరి, తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్య క్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి, పూలమాలవేసి నివాళు లర్పిం చారు. ఈ కార్యక్రమంలో చీరాల టిడిపి ఇంచార్జ్ యం. యం. కొం డయ్య, మండల పార్టీ అధ్యక్షు లు నల్లపునేని రంగయ్య చౌద రి, పొద వీరయ్య, నాయుడు హనుమంతరావు, షేక్ షంషు ద్దీన్, తిరుమల శెట్టి శ్రీహరి, తాటి నాగేశ్వరరావు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చా ర్జులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మురికి కూపాలుగా గ్రామాలు

రాజుపాలెం, ప్రజాపాలన :మండలంలోని పలు గ్రామాల్లో దోమలు విపరీతంగా పెరిగి గ్రామస్థులు టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులకు గుర వుతున్నారు. జ్వర పీడితులతో ప్రతీరోజు పదుల సంఖ్యలో రోగులు వైద్యం పొందుతున్నారు. ఇంత మంది అనారోగ్యం పాలవుతున్నా పంచాయతీ అధికారులు మాత్రం పారిశుధ్యంపై చర్యలు తీసుకోకపోవటంపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో ఆయా గ్రామాల్లో రోడ్లపై మురుగునీరు నిల్వ ఉండి మురికి కుపాలుగా మారి దోమలకు ఆవాస యోగ్యంగా మారాయి. వర్షం తగ్గినా రోడ్లపై మురుగునీరుపోయే మార్గం లేకపోవటంతో వివిధ రకాల వ్యాధులను కలిగించే దోమలు విపరీతంగా పెరిగాయి. చీకటి పడితే చాలు దోమల దాడి ఎక్కువగా ఉంటుందని గ్రామస్థులు అంటున్నారు. దీంతో గ్రామాల్లో మలేరియా, టైఫాయిడ్ వంటి రోగాలు వ్యాపిస్తున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా మెడికల్ క్యాంపులు కూడా నిర్వహించకపోవటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ డాక్టర్ల వద్దకు వైద్యం కోసం వెళ్తే టెస్టులు పేరుతో అడ్డగోలుగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులు హెల్త్ అధికారులు గ్రామాలపై దృష్టిసారించి పారిశుధ్య మెరుగుదలకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## వేములదీవిలో మహాశక్తి కార్యక్రమం



నరసాపురం, ఆగస్టు 20 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాశక్తి కార్యక్రమాన్ని ఆదివారం నరసాపురం మండలం వేములదీవి తూర్పు గ్రామంలో నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, నరసాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వాతాడి ఉమా మహేశ్వరరావు లు పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలతో కలిసి మహాశక్తి కార్యక్రమంలో పాల్గొని గ్రామంలో ఇంటింటికి వెళ్లి మహానాడులో తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు మహిళల కొరకు మేనిఫెస్టోలో ప్రకటించిన మహాశక్తి పథకంలోని అంశాలను ప్రజలకు వివరించారు. మహిళాభివృద్ధి తెదేపాతోనే సాధ్యమని రానున్న ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అందే రామకృష్ణ, నల్లూరి సూర్యనారాయణ, శంకరపు వెంకటేశ్వర్లు, కొట్టు సత్యనారాయణ, వడ్డి ముక్తేశ్వరరావు, తిరుమాని తాతయ్య, మల్లాడి నరసింహస్వామి, మురాల ఏడుకొండలు, తిరుమాని రాధాకృష్ణ, చల్లబోయిన రమేష్, కొలచన పద్మ, తిరుమాని శశిదేవి, బస్వాని నాగమణి, చల్లబోయిన కనకదుర్గ, షేక్ యూనిస్ బేగం, బర్రె రామలక్ష్మి, షేక్ బిబియా, షేక్ లాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.





పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఆగస్ట 20 (ప్రజాపాలన ప్రతినిధి.): గడప గడపకుమన ప్రభుత్వం కార్యక్రమంలోని భాగంగా నరసరావుపేట పట్టణంలోని 11వ వార్డ్ అనగా ప్రకాష్ నగర్ లోని శనివారం ఉత్సాహంగా సాగింది. ఇందులో పాల్గొన్న పలువురు ప్రజాప్రతినిధులు మరియు ప్రభుత్వ అధికారులు, లివైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సానికొమ్ము రమణారెడ్డి గారు మరియు ఏలూరి సుబ్బారెడ్డి గారి ఆధ్వర్యంలో నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని 11వ వార్డు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.. జగనన్న నాలుగేళ్ల పాలనలో రాష్ట్రంలోని ప్రతి గడపలో అర్హతల ప్రకారం సంక్షేమ ఫలాలు లభించాయని, 11వ వార్డ్ అనగా ప్రకాష్ నగర్ లోని సంబంధించిన సచివాలయానికి గాను సంక్షేమ పథకాలు ద్వారా ఈ నాలుగు సంవత్సరాలు గాను 8.00 కోట్ల రూపాయలుతో అభివృద్ధి చేసాం అని నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును తెలుసుకునే నూతన ఒరవడికి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలను ఎలా కత్తిరించాలా అనే ఆలోచనతో పరిపాలన చేయగా నేడు మన జగనన్న ప్రభుత్వం అర్హులను వెతికి మరీ లబ్ధి చేకూర్చుతోందన్నారు. పారదర్శక పాలన అంటే ఇదే అని పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికి వెళ్లి జగనన్న అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ అర్హులైన వారు ఎవరైనా వుంటే వారికి ఎవరికైనా పథకాలు రాకుంటే అలాంటి వాటికి పరిష్కరించాలంటూ సచివాలయం ఉద్యోగులను గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాన్ రెడ్డి ఆదేశించారు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది అని ఎక్కడికి వెళ్ళిన కూడా ప్రజలు సతోషం వ్యక్తం చేస్తున్నారు అని ఇంక కొంత మందికి ఎక్కడైనా సాంకేతిక కారణాల వల్ల రాలేని వారికి వాటిని పరిష్కరించడం జరుగుతుంది అని చెప్పారు. పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో ఇప్పటికే 99% మేర నెరవేర్చిన ఘనత మన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారికి దక్కుతుంది అని చెప్పారు. నిత్యం ప్రజల కోసం కష్టపడే నాయకుడు మన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు అలాంటి నాయకున్ని మళ్ళీ మనం ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే మనమందరం సంతోషంగా పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద వానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి పొందడం జరుగుతుంది అని కాబట్టి ఎన్నికలు ఎప్పుడు జరిగినా కూడా వైయస్సార్ పార్టీ అఖండ మెజార్టీ తో గెలిపించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బంది ఎలక్ట్రికల్ ఏడిఈ, ఏఈ, హౌసింగ్ ఏఈ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ శాఖల కార్పొరేషన్ చైర్మన్లు మరియు డైరెక్టర్లు, వార్డు ఇన్చార్జీలు, వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, మహిళా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం పునర్నిర్మాణ పనులలో భాగంగా శ్రీ అమ్మవారికి బాలాలయము నిర్మాణానికి శంకుస్థాపన



పల్నాడు జిల్లా .నరసరావుపేట .ఆగస్టు 20 (ప్రజాపాలన ప్రతినిధి. ):శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం త్వరలో ప్రారంభించనున్న పునర్నిర్మాణ పనులలో భాగంగా శ్రీ అమ్మవారికి బాలాలయము నిర్మాణానికి జరుగు శంకుస్థాపన కార్యక్రమానికి లినరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.లి అనంతరం స్థానిక పార్టీ నేతలతో కలిసి శ్రీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అదేవిధంగా పట్టణంలోని లిప్రముఖ ఆర్యవైశ్య కొత్తూరి గోపి శ్రీ మహంకాళి అమ్మవారి గుడి నిర్మాణం కొరకు 5 లక్షల రూపాయలులి డా.గోపిరెడ్డి చేతుల మీదగా ఆలయ ఈవో గారికి అందజేశారు..ఈ కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంట స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది, ఆలయ అర్చకులు, దాతలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలి



భీమవరం, ఆగస్టు 20 (ప్రజాపాలన ప్రతినిధి) :సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలిగినప్పుడే సమాజంలో శాంతి నెలకొంటుందని వైసిపి రాష్ట్ర యువత నాయకుడు, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తనయుడు రవితేజ అన్నారు. శ్రావణమాసం సందర్భంగా పట్టణంలోని 22వ వార్డులో ఆదివారం జరిగిన శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి జాతరను రవితేజ ప్రారంభించారు. ముందుగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రావణమాసంలో భక్తుల ఇలవేల్పు శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి జాతరను పట్టణంలో వాడవాడలా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి కరుకు పోతురాజు, బూది శ్రీను, మోది అప్పారావు, అమ్మాణి కృష్ణ, కరుకు ఏడుకొండలు, కొక్కురి గురుమూర్తి, లీల,మద్దాల సత్యనారాయణ, అడబాల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నూతన కార్యవర్గం నియామకం



ఉండి, ఆగస్టు 20 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉండి నియోజకవర్గంలోని ఉండి మండలం ఎన్.ఆర్.పి అగ్రహారం గ్రామ జనసేన పార్టీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తిగ నాగరాజు ఆధ్వర్యంలో ఉండి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు యడవల్లి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి బ్రహ్మానందంలు ప్రకటించారు. జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడిగా కురిటి వెంకట అప్పారావు,ఉపాధ్యక్షుడిగా పెద్దపాటి మురళి, కార్యదర్శిగా రౌతు సురేష్ లను నియమించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు జుత్తిగ నాగరాజు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యర్రా రవి, పెద్దపాటి ప్రసాద్, మోపిదేవి హరి, కుచ్చు శివకృష్ణ, కె సత్యనారాయణ,అడపా గణేష్, పలువురు పార్టీ కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ప్రజా యుద్ధనౌక గద్దర్ సంస్మరణ సభ



బాపట్ల జిల్లా ప్రజపాలన 20 విసికె పార్టీ ఆధ్వర్యంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ సంస్కరణ సభ ధూమ్ ధామ్ కళావాహిని ఆధ్వర్యంలో ఈ నేల 28వ తారీఖున గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరం లో 3 గంటలు కు గద్దర్ అన్న సంస్కరణ సభ ఏర్పాటు చేస్తున్నామని విసికె పార్టీ ఆదేశాల మేరకు బాపట్ల పాత బస్టాండ్ సెంటర్ అంబేడ్కర్ రమాబాయి విగ్రహాల బాపట్ల జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగులగడ్డ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సంస్కరణ సభ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ అధ్యక్షులు సలగల చంటిబాబు, తురుమెళ్ళ అమ్మేశ్వరరావు, సలగల ఎలీషా, నల్లపు నీలంబ్రం, నర్రా గోపి,తదితరులు పాల్గొన్నారు.

## చల్లపల్లిలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాండి: సిపిఐ జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి తాతయ్య




గుడివాడ : రాష్ట్రాన్ని, దేశాన్ని రక్షించడి అంటూ సిపిఐ అధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సు యాత్రకు స్వాగతం పలుకుతు ఈ నెల 25న చల్లపల్లిలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ బస్సు యాత్ర పోస్టరును సిపిఐ జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి టి.తాతయ్య అవిష్కరించారు. ఆదివారం స్థానిక ఏలూరురోడ్డులోని ఎస్‌టియు కార్యాలయంలో నియోజవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు అధ్వర్యంలో విశాఖ నుండి తిరుపతి వరకు సిపిఐ అధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సు యాత్ర పోస్టరు జిల్లా ఇన్‌చార్జి టి.తాతయ్య అవిష్కరించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో అధికార పార్టీలు సంక్షేమ పథకల పేరుతో ప్రజలను మోసం చేస్తునరన్నారు. ఒక చేతితో పెట్టి రెండు చేత్తులతో ప్రజలను నుండి దోచుకు తింటునరన్నారు. రాష్ట్రంలో సామాన్య ప్రజలు అవసరమైన నిత్యవసర వస్తువులను కోనలేని పరిస్థితిలో ఉనరన్నారు. కార్మికులు కర్షకులు పోరాటలు ద్వార సాధించుకున్న హక్కులను తొలగిస్తునరని ధ్వజమెత్తరు. ఈ నెల 25న చల్లపల్లిలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ కార్యదర్శి సి.హెచ్ సత్యనారాయణ, సహయ కార్యదర్శి ఎం.విజయకుమార్, నాయకులు గుడిపూడి సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## అరోగ్యకరమైన ఆహరలను ప్రొతహించండి: పిన్నమనేని బాబ్జీ



గుడివాడ : అనారోగ్య సమస్యలతో ఉన్న వారి కోసం, ఆరోగ్యన్ని రక్షించుకునే వారి కోసం ప్రతేకంగా ఏర్పాటు చేసిన మిల్లెట్ ఫుడ్‌కోర్టు ఉపయోగ పడుతుందని గుడివాడ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ) అన్నారు. ఆదివారం ఏలూరురోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మిల్లెట్ ఫుడ్‌కోర్టును బాబ్జీ ప్రారంభించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ చిరుధాన్యాలతో తయారు చేసిన అల్పాహారం(టిఫిన్)ను ఆరోగ్యం ఎంతో బాగుంటుందన్నారు. వ్యాపారంలో అనుభం కల్గిన రాధ, రాములు ఇలాంటి హోటల్ ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి కోదండరామయ్య, పాలడుగు నానారావు, పైడిముక్కల వంశీ, రేమల్లి నీలాకంత్, తిరువీధి సుబ్బారావు, టి.ప్రవీణ్‌జయకర్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ కౌసల్ యోజన పథకం ఏర్పాటుపై ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం



గుడివాడ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ కౌసల్ యోజన్ పథకంతో ప్రతి కులవృత్తులు చేసుకునే వారికి జీవనప్రమాణలు మేరగు పరిచేందుకు ప్రధాని మోడీకి ధాన్యవాదాలు తెలపాడం ప్రతి ఒక్కరి బాద్యత అని జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు అశోక్‌కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు యర్రబోతు అర్జున్, కౌసల్ యోజన సెల్ కన్వీనర్ గానుగుల రాజాల అధ్వర్యంలో ధాన్యావాదుల మోడీ అనే కార్యక్రమాని నిర్వహించి అయన చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్బంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్‌తో కలసి అశోక్‌కుమార్ మాట్లాడుతూ ప్రధాని మోడీ ఈ నెల 15న విశ్వకర్మ కౌసల్ పథకం ద్వారా 13వేల కోట్ల రూపాయలు కేటాయించారు. 18 రకాల చేతివృత్తులు చేసకునే వారు రూ.లక్ష రూపాయుల నుండి రూ.5లక్షల వరకు రుణలు ఇవ్వడం జరిగుతుందన్నారు. చేతివృత్తులు చేసుకునే బిసి,ఎస్సీ,ఎస్టీ బడుగు బలహీన వర్గాల వారందరి భారత ప్రధాన నరేంద్రమోదీకి ప్రతేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాదాసు సత్యనారాయణ, డి.సురేంద్ర, చందు అంజనేయులు, వీరబద్రరావు, కొత్త కిరణ్, అప్పులచారి తదితరులు పాల్గొన్నారు.

## కర్మ క్రియలకు హాజరైన పులివర్తి సుధా రెడ్డి



తిరుపతి, ఆగస్టు 20 (ప్రజాపాలన న్యూస్) తిరుపతి రూరల్ మండలం, బ్రాహ్మణ పట్టు పంచాయతీ, మిట్టుమీద కండ్రిగ గ్రామానికి చెందిన నర్రావుల సుబ్బరామ నాయుడు ఇటీవలే కాలం చేశారు. ఆయన కర్మ క్రియలకు టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి చంద్రగిరి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని గారి సతీమణి పులివర్తి సుధా రెడ్డి హాజరయ్యారు. ముందుగా ఆమె నర్రావుల సుబ్బరామ నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన స్మృతులను గుర్తు చేసుకున్నారు.

# సత్తెనపల్లి పట్టణం 5వ వార్డులో వెల్లివిరిసిన మతసామరస్యం

**కులమతాలకు అతీతంగా జనసేనకు ఆదరణ**
**విజయవంతమైన ఇంటింటి పవనన్న ప్రజాబాట కార్యక్రమం.**



సత్తనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: సత్తెనపల్లి నియోజకవర్గంలో గత కొన్ని నెలలుగా జనసేనపార్టీ నాయకులు బొర్రా వెంకట అప్పారావు గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఇంటింటికి పవనన్న ప్రజాబాట" కార్యక్రమంలో భాగంగా ఈ రోజు సత్తెనపల్లి పట్టణం 5వ వార్డులో పర్యటించడం జరిగింది. "హిందూ-ముస్లీం భాయ్ భాయ్" అన్న నినాదానికి ప్రతిరూపంగా ఉండే ఈ వార్డులో మతసామరస్యం వెల్లివిరియడం అభినందనీయం. ఈ వార్డులో జనసేనపార్టీకి ఊహించిన దానికంటే అపురూపమైన ఆదరణ లభించడం గమనార్హం. ఆద్యంతం బొర్రా నేతృత్వంలో సాగిన పర్యటన స్థానికులు పూల వర్షంతో ముంచెత్తి, శాలువాలతో, పూలదండలతో బొర్రా అప్పారావుని సత్కరించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను జనసేనపార్టీ ధృష్టికి తీసుకొచ్చారు. అందులో ప్రధానంగా డ్రైనేజీ సమస్య, పారిశుధ్య సమస్య, లో-ఓల్టేజి సమస్య మరియు చెరువు పోరంబోకులో ఉండే పేదల పట్టాలను రెగ్యులరైజ్ చేసి, వారికి రోడ్లు, విధ్యుత్ సౌకర్యం కల్పించాలని ఏకరువు పెట్టారు. పర్యటనలో భాగంగా ప్రమాదవశాత్తూ గాయపడి ప్రాణాపాయస్థితిలో ఉన్న సైదా అనే కార్మికుడిని , అతని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికంగా సహకారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొర్రా వెంకట అప్పారావుతో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధానకార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు, సంయుక్త కార్యదర్శి అంపిరాయని రాజేశ్వరి, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు బత్తుల కేశవ, పట్టణ 7వ వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, మండల పార్టీ అధ్యక్షులు తోట నర్సయ్య, నాదెండ్ల నాగేశ్వరరావు, తాడువాయి లక్ష్మీ, శిరిగిరి పవన్ కుమార్, నాయకులు దార్ల శ్రీనివాస్, అంపిరాయని రాజశేఖర్, షేక్ బాజీ, రామిశెట్టి శ్రీనివాసరావు, నామాల పుష్పలత, సిసింద్రీ, మహంకాళి, చేబ్రోలు రవి కిరణ్, కొమ్మిశెట్టి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల్ని నమ్మించి మోసం చేశాడు సంపూర్ణ మద్యపానం నిషేధం చేస్తానని ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతాడు !! : డాక్టర్ చదలవాడ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 20 (ప్రజాపాలన ప్రతినిధి. )నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామం నందు భవిష్యత్తుకు గ్యారెంటీ మరియు ఓటరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ . చదలవాడ అరవింద బాబు పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను మరియు మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ మహాశక్తి పథకం మహిళలకు వరం అన్నారు తెలుగుదేశం పార్టీ అధికారం వచ్చిన వెంటనే ఆడబిడ్డ నిధి 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు 1500 రూపాయలు. తల్లికి వందనం కింద చదువుకుంటున్న పిల్లలకు ఏడాదికి 15000 రూపాయలు. మహిళలకు ఉచిత బస్సుప్రయాణం. ప్రతి ఏడాది మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు అలాగే జగన్ యువత భవిష్యత్తుపై దెబ్బ కొట్టాడు యువత ఎప్పుడూ పేదరికంలో ఉండాలి అని జగన్ కోరుకుంటున్నాడు తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తాం ఉద్యోగం వచ్చేవరకు యువగళం నీధి కింద నెలకు 3000 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది అన్నారు అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు ఇంకోవైపు రైతుల్ని ఆదుకోపోగా మోటార్లకు మీటర్లు పెడుతున్నారు రైతుల బాధలు చూసాము టిడిపి అధికారంలో వచ్చిన వెంటనే అన్నదాతకు ఏడాదికి 20 వేల రూపాయలు ఇస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ గ్రామ నాయకులు కార్యకర్తలు మరియు ఐటీడీపీ సభ్యులు పాల్గొన్నారు.

## పాకాల ప్లాటినం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విజయవంతంగా ఉచిత కంటి శిబిరం



తిరుపతి జిల్లా, పాకాల మండలం, ఆగస్టు 20 (ప్రజాపాలన న్యూస్): పాకాల ప్లాటినం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చెన్నయ్ శంకర నేత్రాలయ ఆసుపత్రి వైద్య బృందం, మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ సహాయ సహకారాలతో ఆదివారం నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పాకాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జరిగిన ఈ శిబిరానికి కంటి సమస్యలు ఎదుర్కుంటున్న వారు 205 మంది హాజరయ్యారు. వీరిలో 21 మందికి ఆపరేషన్లు చేయాలని వైద్య బృందం నిర్ధారించింది. వీరిని సోమవారం మధ్యాహ్నం చెన్నయ్ శంకర్ నేత్రాలయానికి తీసుకెళ్ళి ఉచితంగా వైద్య సేవలతో పాటు భోజనము, వసతి కల్పించి ఆపరేషన్లు చేయనున్నారు. అనంతరం వీరిని గురువారం తిరిగి పాకాలకు తీసుకురానున్నారు. ఈ కార్యక్రమంలో పాకాల ప్లాటినం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మారసాని విజయబాబు, కార్యదర్శి మదురాంతకం జగదీశ్వరి, కోశాధికారి మారసాని నాగేంద్ర, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ మచ్చా కృష్ణమూర్తి, జీయంటి మెంబర్ అర్ వి ప్రసాద్, డి సి కెఎస్ మస్తాన్, డి సి జి. రామయ్య, లయన్ ప్రతినిధులు గురుస్వామినాయుడు, దామోదర్ నాయుడు, దొరస్వామి నాయుడు, తులసీ రామన్, జి వి ప్రసాద్, పోతుగుంట అనీల్ కుమార్, అశ్వినీ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు శిబిరానికి వైద్య సేవలు కోసం వచ్చిన వారికి సహాయ సహకారాలు అందించారు.

## రేణుకా మాతకు సారెను సమర్పించిన పులివర్తి సుధా రెడ్డి



తిరుపతి జిల్లా, రామచంద్రపురం మండలం, ఆగస్టు 20 (ప్రజాపాలన న్యూస్): చంద్రగిరి నియోజకవర్గం, రామచంద్రపురం మండలం, గణేశ్వరపురం పంచాయతీ, గణేశ్వరపురం అరుంధతి వాడలో జరుగుతున్న మాతమ్మ తల్లి ఉత్సవాలలో చంద్రగిరి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని గారి సతీమణి పులివర్తి సుధా రెడ్డి గారు రామచంద్రాపురం టిడిపి శ్రేణులతో కలసి పాల్గొని, రేణుకా మాతకు సారెను సమర్పించారు. అంతకుముందు గణేశ్వర పురం అరుంధతి వాడికి చేరుకున్న పులివర్తి సుధా రెడ్డి గారికి మండల టిడిపి నాయకులు, అరుంధతి వాడ ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం పులివర్తి సుధా రెడ్డి గారు మాతమ్మ అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలంతా ఆయురారోగ్య, అష్టైశ్వర్యాలతో..,సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు సుధా రెడ్డి తెలిపారు.

## 63 మంది మహిళ భక్తులకు శ్రావణ రూపులు అందజేసిన కంబాల శ్రీనివాసరావు





గోకవరం ప్రజాపాలన: ఆధ్యాత్మిక కార్యక్రమాలు పెరగాలని మహిళల్లో భక్తితత్వం చాటాలని పుట్టిన ఊరు నుంచే సేవా కార్యక్రమాలు మరియు దేవాలయాలు అభివృద్ధి చేయాలని ఒక దృడ సంకల్పంతో సేవా తత్వంతో గోకవరం గ్రామానికి చెందిన హైదరాబాద్ వాస్తవ్యులు. కంబాల శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన శ్రావణ రూపుల కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. గోకవరంలోసూర్య కళ్యాణ మండపంలో అమ్మవారి సేవకుల సమక్షంలో ముందుగా కంబాల శ్రీనివాసరావు దంపతులచే అమ్మవారి కి అర్చకులు జగన్నాధ శర్మ శ్రీను శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సుమారు 2000 మంది పైగా శుక్ర వారాల రోజున మహిళా భక్తులు రిజిస్ట్రేషన్ చేసుకున్న వాటిని డ్రా నిర్వహించి 63 మంది మహిళలకు ఒక్కొక్కరికి గ్రాము చొప్పున శ్రావణ రూపు అందించి దాతృత్వం చాటుకున్నారు. అనంతరం రిజిస్ట్రేషన్ చేసుకున్న మహిళలందరికీ జాకెట్ ముక్క పసుపు కుంకుమ తో పాటు ప్రసాదాన్ని భక్తులకి అందజేశారు. స్థానిక ఎస్ఐ శివ నాగబాబు ముందుగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఏ ఇబ్బందులు కలక్కుండా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి ఆలయ కమిటీ సేవకులు సభ్యులు పాల్గొన్నారు

## ఏ ఎన్ పి ఎస్ ఆధ్వర్యంలో గద్దర్ సంస్మరణ సభ



బాపట్ల జిల్లా ప్రజపాలన 20 అంటరాని తన నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో దళిత బహుజన యుద్ధనౌక గద్దర్ సంస్మరణ సభ బాపట్ల పూర్ణా ప్యాలస్ నందు ఏ.ఎన్.పీ.ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు చార్వాక ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సుప్రీంకోర్టు న్యాయవాది టీ.జే.జి శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో చార్వాక మాట్లాడుతూ ప్రజా వాగ్గేయకారుడు, పీడిత ప్రజల గొంతుక గద్దర్ భౌతికంగా మనల్ని వీడినా తూటా లాంటి ఆయన పాట పీడిత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే ఉంటుందని అన్నారు. ఆధిపత్య కులాల దూకుడు పాలనకు వ్యతిరేకంగా దళిత బహుజన శ్రామిక ప్రజల విముక్తి కోసం గద్దర్ తన ఆట పాట ద్వారా విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ప్రజా గాయకుడు రమణ బృందం పాడిన గద్దర్ పాటలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాల నుంచి అనేక మంది ప్రజా సంఘాలు నాయకులు, గద్దర్ పాటలు పాడి గద్దర్ కి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు అధికార ప్రతినిధి శీలం రోజం బాబు, యానాది హక్కుల సంఘం నాయకుడు తిరువీధుల శంకర్ ప్రసాద్, సిపిఐ డెమోక్రసీ రైతు కూలీ సంఘం ప్రధాన కార్యదర్శి మేకల ప్రసాద్, పఠాన్ రాజేష్ ముస్లిం మైనార్టీ నాయకులు, భాస్కర్ గౌడ్, మోహన్ కుమార్ ధర్మ ఎరుకుల హక్కుల పోరాట సమితి నాయకులు, దుడ్డు జాన్ ప్రసన్న బాబు, బిఎస్పీ కోటేశ్వరరావు విసికె పార్టీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
సోమవారం 21, ఆగష్టు 2023

# నైగర్‌లో మార్పుల పవనాలు

తిరుగుబాటుకు ప్రజలు మద్దతు ఇవ్వరని ఫ్రాన్స్ భావించింది. కానీ కొత్త నాయకుడికి ప్రజల మద్దతు రోజురోజుకు పెరుగుతుండటం మాక్రాన్‌ను ఉలిక్కిపడేలా చేసింది. అంతేకాదు, పాశ్చాత్య శక్తుల జోక్యానికి వ్యతిరేకంగా అల్జీరియాతో సహా పలు దేశాలు బహిరంగంగా ముందుకు వచ్చాయి. పాశ్చాత్య శక్తుల పట్టు నుంచి నైగర్ జారిపోతోందని 'వాషింగ్టన్ పోస్ట్' అంచనా వేసింది. పశ్చిమ ఆఫ్రికా దేశమైన నైగర్‌లో గత నెల 26న తిరుగుబాటు జరిగింది. ఎన్నికల ద్వారా అధికారంలోకి వచ్చిన మహమ్మద్ బెజూమ్‌ను ప్రెసిడెన్షియల్ గార్డులు అరెస్టు చేశారు. ప్రెసిడెన్షియల్ గార్డుల చర్యను సైన్యం వ్యతిరేకిస్తుందని పాశ్చాత్య మీడియా, తదితరులు ప్రచారం చేశారు. కానీ అలా జరగలేదు. 'రక్తపాతాన్ని నివారించడానికి ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సైన్యం సిద్ధంగా ఉంది" అని జనరల్ అబ్దొ సుదికోన్ ఇస్సా జులై 27న ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రెసిడెన్షియల్ గార్డులకు, సైన్యానికి మధ్య ఘర్షణ జరుగుతుందని కలలుగన్న పశ్చిమ దేశాలకు ఈ ప్రకటన శరాఘాతంలా తగిలింది. సైన్యం మద్దతుతో, చియాని స్వయంగా బ్రిగేడియర్ జనరల్ అబ్దుర్ రహ్మాన్‌ను నూతన అధ్యక్షుడిగా ప్రకటించారు. ప్రజాస్వామ్యానికి తిరుగుబాటు ఎదురుదెబ్బే అయినప్పటికీ, నయా వలసవాదం, పాశ్చాత్య శక్తులపై భారీ విమర్శలు కూడా వచ్చాయి. సామ్రాజ్యవాద శక్తులపైన, నయా వలసవాదం పైన కట్టలు తెంచుకున్న ప్రజాగ్రహం తిరుగుబాటుకు దారితీసిందనే కథనం వెలువడింది. 2020లో అదే ప్రాంతంలోని మాలిలో ప్రారంభమైన తిరుగుబాటు తర్వాత బుర్కినా ఫాసోలో, గినియాలో పునరావృతమైంది. ఇప్పుడు నైగర్‌లో కూడా. సాహెల్ ప్రాంతంలోని ప్రముఖ దేశమైన నైగర్ ఒకప్పుడు ఫ్రెంచ్ కాలనీగా వుండేది. ఫ్రాన్స్ నుండి స్వాతంత్ర్యం పొందిన తరువాత కూడా, నైగర్ పాలకులు సంపూర్ణ సార్వభౌమాధికారాన్ని నిలుపుకోలేకపోయారు. అమెరికా, ఐరోపా సమాఖ్య మొదలైన మాజీ వలసవాద, పాశ్చాత్య శక్తులు తమ రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడానికి నైగర్ వంటి పూర్వ వలస కాలనీలను సమర్థవంతంగా ఉపయోగించుకోసాగాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ఖనిజాలను తవ్వే బహుళజాతి గుత్తాధిపత్య సంస్థలు తమ దోపిడీని నిరాటంకంగా కొనసాగించాయి. నైగర్‌తో సహా అనేక దేశాల్లోని సహజ ఖనిజ సంపద సామ్రాజ్యవాద శక్తులను అక్కడ ఉండడానికి ప్రేరేపించింది. ఉదాహరణకు, నైగర్ అత్యధిక నాణ్యత గల యురేనియం నిక్షేపాలకు నిలయం. ఇక్కడ బంగారం, చమురు నిక్షేపాలు ఉన్నాయి. ప్రపంచ యురేనియం ఉత్పత్తిలో ఐదు శాతం ఈ దేశం నుంచే వస్తోంది. నైగర్ నుండి పొందిన యురేనియం ఫ్రాన్స్‌కు ప్రధాన ఇంధన వనరుగా వుంది. మాజీ వలస రాజ్యాల శక్తిగా ఫ్రాన్స్ నైగర్‌ను దోపిడీ చేసేందుకు తెగబడింది. నాలుగు దశాబ్దాలలో కనీసం 50 సార్లు ఆఫ్రికాలో ఫ్రాన్స్ సైనిక జోక్యం చేసుకుంది. వలస పాలన ముగిసినప్పటికీ, నైగర్‌లో ఇప్పటికీ ఫ్రెంచ్ దళాలు ఉన్నాయి. ఫ్రాన్స్ తన రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకునేందుకు గాను సైనిక సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి ఎన్నడూ వెనుకాడలేదు. ప్రధానంగా సహజ వనరులను దోపిడీ చేయడానికి సైనిక సామర్థ్యాన్ని ఉపయోగి స్తుంది. ఉదాహరణకు, ఫ్రెంచ్ యురేనియం మైనింగ్ కంపెనీ 'ఒరానో'ను రక్షించడానికి ఫ్రెంచ్ దళాలు ఇర్లిట్ నగరంలో ఉన్నాయి. ఫ్రెంచ్ దోపిడీకి మరొక రూపమే ఫ్రెంచ్-నైజీరియన్ జాయింట్ వెంచర్ సోమర్ కంపెనీ. ఫ్రాన్స్‌కు చెందిన ఆటమిక్ ఎనర్జీ కమిషన్, రెండు ఫ్రెంచ్ ప్రైవేట్ కంపెనీలకు సోమర్‌లో 85 శాతం వాటా ఉంది. నైగర్ ప్రభుత్వానికి 15 శాతం వాటా మాత్రమే ఉంది. ఐక్యరాజ్యసమితి మానవ అభివృద్ధి సూచీలో 189వ స్థానంలో ఉంది. ఇప్పటికీ 42 శాతం జనాభా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారు. అటువంటి బీద దేశంలో...మాజీ వలస రాజ్యాధిపతి ఈ విధమైన దోపిడీకి పాల్పడుతోంది. ఇది ఒక్క నైగర్‌కే పరిమితం కాలేదు. గతంలో ఫ్రాన్స్ పాలనలో ఉన్న అనేక ఆఫ్రికన్ దేశాలన్నిటి పరిస్థితి ఇదే. అమెరికా మరోవైపు ఈ కొత్త వలసవాద ఆసక్తికి పూర్తి ప్రోత్సాహాన్ని ఇచ్చింది. నైగర్‌లో ఫ్రాన్స్ కంటే అమెరికా సైన్యమే ఎక్కువగా ఉంది. నైగర్‌లోని అగాడెజ్‌లో ప్రపంచంలోనే అతి పెద్ద డ్రోన్ సెంటర్లలో ఒకదాన్ని అమెరికా నిర్మించింది. దీంతో పాటు అమెరికాకు మూడు సైనిక స్థావరాలున్నాయి. ఫ్రాన్స్, యు.ఎస్, యూరోపియన్ యూనియన్, పశ్చిమ ఆఫ్రికా దేశాల ఆర్థిక సంఘం (ఇ.సి.ఒ.డబ్ల్యు.ఎ.ఎస్) వంటి సంస్థలు నైగర్ సార్వభౌమాధికారాన్ని తుంగలో తొక్కుతున్నాయి. సహజంగానే, దీనికి వ్యతిరేకంగా ఆఫ్రికా అంతటా నిరసనలు జరిగాయి. ఫ్రెంచ్ కాలనీలుగా ఉన్న మాలి, గినియా, బుర్కినా ఫాసోలలో తిరుగుబాట్లు జరిగాయి. ఈ తిరుగుబాట్లన్నీ ఇప్పటికీ కొనసాగుతున్న ఫ్రాన్స్ ఆధిపత్యాన్ని కూలదోయడానికి చోటుచేసుకున్నవే. ప్రపంచ రాజకీయాలపై అమెరికా పట్టు సడలుతోం దనడానికి ఈ అధికార మార్పులు ఒక సంకేతం. ఆఫ్రికాలో చైనా, రష్యాల ప్రభావం పెరగడం దీనికి ఒక ముఖ్య కారణం. నైగర్‌లో తిరుగుబాటు జరిగిన వెంటనే, అమెరికా, ఫ్రాన్స్, యూరోపియన్ యూనియన్ దానిని ఖండించాయి. సైనిక పాలకుడ్ని ఆ పదవి నుంచి వైదొలగాలని ఆఫ్రికన్ యూనియన్ అల్టిమేటమ్ ఇచ్చింది. నైగర్‌లో పాశ్చాత్య శక్తులు జోక్యం చేసుకుంటాయని పుకార్లు వచ్చాయి. కానీ ఏమీ జరగలేదు. ఒక నెలలోగా తమ సైన్యాన్ని ఉపసంహరించుకోవాలని నైగర్ కొత్త పాలకులకు ఫ్రాన్స్ హుకుం జారీ చేసింది. ఫ్రాన్స్‌కు యురేనియం ఎగుమతిని నిలిపివేస్తున్నట్లు సైనిక ప్రభుత్వం ప్రకటించింది. నైగర్‌లో ఫ్రాన్స్ అంచనాలన్నీ తలకిందులయ్యాయి. తిరుగుబాటుకు సైనిక మద్దతు ఉండదనే లెక్క తప్పు అని ఆదిలోని తేలింది. తిరుగుబాటుకు ప్రజలు మద్దతు ఇవ్వరని ఫ్రాన్స్ భావించింది. కానీ కొత్త నాయకుడికి ప్రజల మద్దతు రోజురోజుకు పెరుగుతుండటం మాక్రాన్‌ను ఉలిక్కిపడేలా చేసింది. అంతేకాదు, పాశ్చాత్య శక్తుల జోక్యానికి వ్యతిరేకంగా అల్జీరియాతో సహా పలు దేశాలు బహిరంగంగా ముందుకు వచ్చాయి. నైగర్ పాశ్చాత్య శక్తుల పట్టు నుంచి జారిపోతోందని 'వాషింగ్టన్ పోస్ట్' అంచనా వేసింది. నైగర్‌లో తిరుగుబాటు జరిగిన మరుసటి రోజే సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో రష్యా-ఆఫ్రికా శిఖరాగ్ర సమావేశం జరిగింది. 18 దేశాధినేతలతో సహా 46 ఆఫ్రికా దేశాల ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు. రష్యాకు బకాయిపడిన 23 బిలియన్ డాలర్ల (2300 కోట్ల డాలర్ల)లో 90 శాతాన్ని ఆఫ్రికన్ దేశాలకు మాఫీ చేస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించడం రష్యా-ఆఫ్రికా మధ్య బంధం బలోపేతం కావడానికి సంకేతం. మాలి, బుర్కినా ఫాసో సహా ఆరు దేశాలకు 50,000 టన్నుల ధాన్యాన్ని ఉచితంగా ఇస్తామని కూడా పుతిన్ ప్రకటించారు. పాశ్చాత్య శక్తులు ఆఫ్రికాను మునుపటిలా దోపిడీ చేయలేరనే వాస్తవాన్ని ఇవన్నీ సూచిస్తున్నాయి. బహుళ ధ్రువ ప్రపంచం ఆఫ్రికాకు గొప్ప అవకాశాలకు ద్వారాలు తెరుస్తున్నది.

# అభాసుపాలైన అంతర్జాతీయ అభాండం

జాతీయంగా, అంతర్జాతీయంగా దుర్మార్గ రాజకీయాలనూ దుష్ట తంత్రాలను నిక్కచ్చిగా ఎదుర్కొనే వారిపై పాలకుల దాడి కొత్త కాదు. వైర్, న్యూస్‌క్లిక్ వంటివి అందుకు పదునైన ఆయుధాలుగా వున్నాయి గనకే ఈ దాడి సాగదీస్తున్నారు. తీస్తా సెతల్వాద్‌నూ అలాగే వేటాడటం చూస్తున్నాం. ఆమెతో పాటు గౌతమ్ నౌలఖా వంటివారి వివిధ సేవలకు ఈ ఖాతాల నుంచి మొత్తాలు జమపడితే అందులో ఏదో అక్రమం జరిగినట్టు చూపేందుకు అవస్థలు పడుతున్నారు. దేశ సంపదనూ విశాఖ ఉక్కు వంటి మహాసంస్థలనే అదానీలకు అప్పగిస్తూ వారిపై ప్రపంచ స్థాయిలో వచ్చిన తీవ్రారోపణలను, కుంభకోణాలను కప్పిపుచ్చుతున్న మోడీ సర్కారు... ప్రజల కోసం పోరాడే ప్రజాస్వామిక వాదులపైన సంస్థలపైన అభాండాలు వేస్తూ అణచివేయాలనుకోవడం హాస్యాస్పదం. మీడియాలో, సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు, విమర్శలు చేసేవారిపై నరేంద్రమోడీ ప్రభుత్వ దాడులు, నిర్బంధాలు కొత్త కాదు గాని ఇటీవలి కాలంలో అందుకోసం అనుసరిస్తున్న పద్ధతులే మరీ ఘోరంగా తయారైనాయి. దేశభక్తి తమ స్వంతమైనట్టు మిగిలినవారంతా దేశ ద్రోహులైనట్టు చిత్రిస్తూ అబద్ధాలు ప్రచారం చేయడం ఒక వ్యూహంగా మారింది. ఇటీవలి రోజులలో న్యూస్‌క్లిక్ పోర్టల్‌పై దారుణ దుష్ప్రచారం అందులో తాజా అధ్యాయం. ఈ దాడిలో అంతర్జాతీయ మీడియా కూడా భాగస్వామి కావడం చూస్తే కుట్రలు ఎంత పకడ్బందీగా నడుస్తాయో అర్థమవుతుంది. ఈ మాయాజాలం లోకి నెమ్మదిగా సిపిఎం నేతలనూ, తర్వాత కాంగ్రెస్‌నూ కూడా కలుపుతూ కేంద్ర మంత్రులే రభస చేయడం, మీడియా దానికి విపరీత ప్రచారం ఇవ్వడం, రాజ్యసభలో హక్కుల నోటీసు ఇచ్చాక చప్పున సర్దుకోవడం గమనించవచ్చు. అయినా వివిధ మీడియాలలో సంఘపరివార్‌కూ సామ్రాజ్యవాదానికి అనుకూలమైన వేదికలలో వాటిని అటూ ఇటూ తిప్పి తిప్పి చూపెడుతూ కొత్త విషయంలా ప్రచారం నడిపిస్తున్నారు. అందుకు దీనిపై నిజానిజాలు చెప్పుకోవలసిన అవసరమేర్పడుతున్నది. ఇంతా చేస్తే వడ్లగింజల్లో బియ్యం గింజలా అందులో వున్నది అచ్చంగా అదే కథ. ఎన్నిసార్లు రాసినా ఎంత చెప్పినా అదే రొద. 2021లో ఇదే న్యూస్‌క్లిక్ ఆఫీసుపై దాడి చేసి దిగ్బంధనంతో సిబ్బందిని నిర్బంధం చేసి ఏదో కనిపెట్టినట్టు కథలు వదిలారు. అయితే తర్వాత ఢిల్లీ హైకోర్టు వాటిని నిలిపేసింది. మళ్లీ ఇప్పుడు దేశమంతా మణిపూర్ విషయమై ఆందోళన చెందుతున్నప్పుడు ఈ కథ పునఃప్రారంభమైంది. అమెరికా పత్రిక న్యూయార్క్ టైమ్స్ ఏదో కథనం ప్రచురించడం ఇందుకు ఆధారమైంది. పోనీ ఆ కథలో అక్రమాలు లేదా చట్ట విరుద్ధమైన దేశ వ్యతిరేకమైన ఆరోపణల ఉదాహరణలు ఏమైనా పేర్కొన్నారా అంటే అదీ లేదు. న్యూస్‌క్లిక్ యజమాని, ప్రధాన సంపాదకుడూ అయిన ప్రజావైజ్ఞానిక మేధావి ప్రబీర్ పురకాయస్థకు అమెరికాలో సంపన్నుడైన నవెల్లి రారు సింగంకు మధ్య సంబంధాలున్నాయనే ఆరోపణపైనే ఆ కథనం నడిచింది. వారిద్దరూ మాట్లాడుకున్న వాట్సప్ చాట్లు ఉదహరించబడ్డాయి. అదే సింగంతో పీపుల్స్ డెమొక్రసీ సంపాదకుడైన ప్రకాశ్ కరత్ సందేశాలుండటం అపరాధమైనట్టు అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం సాగింది. దీన్ని న్యూస్‌క్లిక్, ప్రబీర్, ప్రకాశ్ కరత్, సిపిఎం కూడా ఖండించినా పార్లమెంటులో కూడా ఇదే కథ ఆధారంగా ఆరోపణలు చేసి నాలుక కర్చుకున్నారు. ప్రజానుకూల ప్రత్యామ్నాయ కథనాల తో పరిశోధనాత్మక సమాచారంతో న్యూస్‌క్లిక్ సుపరిచితం.

అంతా చట్టబద్ధమే

ఇంతకూ న్యూయార్క్ టైమ్స్ రాసిందేమిటి? నో కోల్డ్‌వార్ (ప్రచ్ఛన్న యుద్ధం వద్దు) గ్రూప్ లండన్‌లో చేసిన ప్రదర్శనతో ఈ కథనం మొదలవుతుంది. అమెరికా పౌరుడైన నవెల్లి రారు సింగం మానవ హక్కుల ఉద్యమాలకు, వామపక్ష పోరాటాలకు సహాయం చేస్తుంటాడని పేర్కొంది. ఈయన తండ్రి కూడా ప్రొఫెసర్‌గా వుంటూ ప్రజాస్వామిక




వాదులకు సహాయం చేసేవాడు. ఈయన భార్య ఇవెన్ కోడ్‌పింక్ పేరిట సామాజిక శక్తులకు సహాయపడుతుంటారు. ఆఫ్రికాలోనూ బ్రెజిల్, ఇండియాలలోనూ ఉద్యమాలకూ వార్తాసంస్థలకు ఈయన తోడ్పడుతుంటారని టైమ్స్ రాసింది. ఈ విరాళాలు ఇవ్వడం అమెరికా చట్టాల ప్రకారం తప్పు కాదని కూడా ఆ కథనంలోనే వుంది. సింగం షాంఘైలో కార్యాలయం కలిగివున్నారని, ఆ భవనంలోనే చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రచార విభాగం కూడా వుందని తెల్పింది. చైనాలోనూ విదేశాలలోనూ ఆయన మీడియా వ్యాపారంలో వున్నాడని చెబుతూనే ఇది చైనా కమ్యూనిస్టు పార్టీ చెప్పినట్టు నడుస్తున్నట్టు ఆరోపించింది. అందుకోసం ఎలాంటి నిర్దిష్టమైన ఆధారాలు చూపిందా అంటే లేదు. ఆయన మరో ఇద్దరు చైనా యూనివర్సిటీతో కలసి వీడియోలు చేస్తుంటారని, వాటికి పెట్టుబడిలో కొంత భాగం చైనా పార్టీ సమకూరుస్తుందని మాత్రమే రాశారు. అంటే అది కూడా పూర్తిగా కాదు. ఈ సందర్భంగా జరిగిన ఒక వర్క్‌షాప్‌లో సింగం పాల్గొనడం కూడా తప్పు లాగా చూపింది. ఎన్నెన్నో పనులు ఔట్‌సోర్సింగ్‌కు, కాంట్రాక్టులకు ఇచ్చే ఈ కాలంలో ఒక యూనివర్సిటీ ఓ విదేశీ మీడియా సంస్థకు వీడియోల తయారీ ఇస్తే అది రాజకీయ సంబంధమై పోతుందా? కొంత పెట్టుబడి చైనా పార్టీ సమకూర్చిందని తాడూ బొంగరం లేని రాత రాస్తే విలువెంత? ఇక వారు చూపించే సందేశాలు కూడా వార్తా ప్రసారాలకు సంబంధించినవే. చైనాలో కరోనాను ఎదుర్కొన్న తీరు గురించి మూడు పరిశోధనాత్మక కథనాలు రాసే విషయమై ప్రబీర్ పురకాయస్థ, ప్రకాశ్ కరత్‌లతో సింగం సమాచారం పంచుకోవడమే పెద్ద ఆధారంగా ఆ పత్రిక కథనం ప్రచారంలో పెట్టింది. అవైనా ఎంత నిజమనేది చూడవలసిన విషయమే.

పరస్పర ఆధార ప్రహసనం

ఇంతకూ ఇక్కడో ట్విస్టు వుంది. న్యూయార్క్ టైమ్స్ రాసిన కథనాన్ని మన దేశంలో బడా మీడియా వాడుకుంటే ఆ పత్రిక మాత్రం మోడీ ప్రభుత్వం న్యూస్‌క్లిక్‌పై జరిపిన దాడిని, సోదాలను ఆధారాలుగా ప్రస్తావించింది. వాస్తవంగా రాసిన భాష ఇది..."భారతీయ అధికారులు పత్రికలపై దాడిలో భాగంగా సింగంతో ముడిపడిన ఒక వార్తాసంస్థపై దాడి చేశారు. దానికి చైనా ప్రభుత్వంతో సంబంధాలున్నాయని ఆరోపించారు గాని ఎలాంటి సాక్ష్యాధారాలు చూపలేక పోయారు". తాను మొదటిసారిగా ఈ కార్యకలాపాలకు చైనా కమ్యూనిస్టు పార్టీతో సంబంధాలకు ఆధారాలు సంపాదించినట్టు న్యూయార్క్ టైమ్స్ చెప్పుకుంది. అయితే అవన్నీ తాడూ బొంగరం లేనివే. ఫాసిస్టు వ్యతిరేక, శాంతి, మానవ హక్కులు, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తాను సాయం చేస్తానని సింగం బహిరంగంగానే ప్రకటించుకున్నారు. అది కూడా అమెరికా చట్టం నిబంధనలకు లోబడి మాత్రమే. ఆ వివరాలు అందుబాటులోనే వున్నాయి. ఉదాహరణకు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సోషలిజానికి మద్దతుగా వీడియోలు, పుస్తకాలు ప్రచురించే ట్రైకాంటినెంటల్ బాధ్యుడైన విజయప్రసాద్ భారీ సాఫ్ట్‌వేర్ కంపెనీ గల ఒక దాత సహకరిస్తుంటారని ట్విటర్‌లోనే పేర్కొన్నారు. కనుక ఇందులో రహస్యం గానీ, పరిశోధించి తేల్చింది గానీ ఏమీ లేదు. ఒక కార్పొరేట్ సంస్థగా సింగం నెట్‌వర్క్ న్యూస్‌క్లిక్‌కు తోడ్పాటు నివ్వడం కూడా చట్టబద్ధమే. తమకు ఏ దేశ ప్రభుత్వంతో గానీ, పార్టీతో గాని సంబంధం లేదని ఎవరి నిధులు తీసుకోవడం జరగలేదని అటు సింగం, ఇటు న్యూస్ క్లిక్ సంపాదకుడు ప్రబీర్ అధికారులకు స్పష్టంగా చెప్పేశారు. మా అభిప్రాయాలు పంచుకునే వారికి సహాయం చేసినా ఎక్కడా నేను వాటిని అదుపు చేయడం లేదని సింగం స్పష్టం చేశారు. 'నా వయసు, నాకున్న అవకాశాల దృష్ట్యా విస్తృతంగా సహాయపడాలని నిర్ణయించుకున్నాను' అని ప్రకటించారు. అందులో భాగంగానే తన కంపెనీ థాట్‌వర్క్స్‌ను కూడా అమ్మేశారు. ఆ పత్రాలు, లెక్కలు అన్నీ అందుబాటులోనే వున్నాయి. ఇక్కడ మీడియా వారు చేసిందల్లా అవేవో రహస్య విషయాలుగా చూపడమే. న్యూయార్క్ టైమ్స్ దృష్టిలో శాంతి, సోషలిజాల కోసం పని చేయడం సహకరించడం మహాపరాధం. ఉదాహరణకు చైనా కమ్యూనిస్టు పార్టీ శ్రామిక వర్గ విప్లవం ఇప్పటికీ ప్రపంచాన్ని ఉత్తేజపరుస్తూనే వుందని న్యూస్‌క్లిక్‌లో రాయడం కూడా చైనా అనుకూలత అట. మన దేశంలోనే గాక ప్రపంచ వ్యాపితంగా రష్యా, చైనా, వియత్నాం విప్లవాలను అభినందించడం మనకు తెలుసు. అలాగే కరోనాకు తొలుత గురైన దేశంగా చైనా ఎలా ఎదుర్కొన్నదనే విషయం చాలా పత్రికలు రాశాయి. చైనా నుంచే కరోనా వైరస్ వచ్చిందనే కట్టుకథలను ప్రపంచ ఆరోగ్య సంస్థ సాధికారికంగా ధృవీకరించలేదు (ఆ మాటకొస్తే ఢిల్లీలోని తబ్లీగే జమాయిత్‌లో ముస్లింలు కావాలని దీన్ని పెంచారని సాగిన కవ్వింపు ప్రచారాలను తర్వాత కాలంలో సుప్రీంకోర్టు తీవ్రంగా ఖండించింది.).

అబద్ధాలు అభాసుపాలు

అమెరికా మార్క్ కమ్యూనిస్టు వ్యతిరేకతతో వండి వార్చిన ఈ కథనమే పెద్ద సాకుగా తలపోశారు బిజెపి పాలకులు. అంతేగాని ఇక్కడ వారు పరిశోధనాత్మక జర్నలిజంతో కనిపెట్టింది శూన్యం. దుష్ప్రచారమే కనిపెట్టారు. బిజెపి ఎం.పి నిశికాంత్ దూబే, మంత్రులు అనురాగ్ ఠాగూర్, పీయుష్ గోయల్‌లు పార్లమెంటులోనూ బయటా కూడా తలా తోక లేని ఈ కథనం బట్టుకుని సిపిఎం పైన, కాంగ్రెస్ పైన విషం కక్కారు (ఒకప్పుడు తమ హయాంలో సిపిఎం ఏర్పడుతున్న దశలోనే చైనా అనుకూల ముద్ర వేసి వేల మందిని అరెస్టులు చేసిన కాంగ్రెస్‌కు కూడా అదే అనుభవంలోకి వచ్చి వుండాలి). ఈ దేశద్రోహ ప్రచారంపై పార్లమెంటులో తీవ్ర నిరసనతో పాటు సభా హక్కుల నోటీసు కూడా ఇచ్చాక పీయుష్ గోయల్ వంటివారు తోకముడిచారు. ప్రకాశ్ కరత్‌పై అభాండాలను సిపిఎం పొలిట్‌బ్యూరో తీవ్రంగా ఖండించింది. సభలో సభ్యుడు కాని వారిపై ఆరోపణలు చేయరాదనే ప్రాథమిక మర్యాదను, సంప్రదాయాన్ని కూడా బిజెపి మంట కలిపిందని పేర్కొంది. తన హిందూత్వ మతోన్మాద రాజకీయాలపై వామపక్షాలు గట్టిగా పోరాడుతున్నాయి గనకే ఈ విధమైన అసత్య ప్రచారాలకు దిగినట్టు స్పష్టం చేసింది. న్యూస్‌క్లిక్ తరపున ప్రబీర్ పురకాయస్త కూడా సూటిగా సమాధానమిచ్చారు. కొందరు రాజకీయ పాత్రధారులు, కొన్ని మీడియా సంస్థలు ఎలాంటి వాస్తవాలు, చట్టబద్ధత లేకుండా చేసిన ఆరోపణలను ఖండిస్తున్నామని తెలిపారు. తమ మలి విడత దుష్ప్రచారం తేలిపోవడంతో ఇప్పుడు మరోసారి ఇ.డి ని రంగంలోకి దించి ప్రబీర్ ఇంటిని స్వాధీనం చేసుకున్నట్టు వార్తలు వదులుతున్నారు. వాటిపై ఆ సంస్థ పోరాటం సాగిస్తున్నది కూడా. ఇందుకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సిందేనని కోర్టు ఆదేశించినట్టు కూడా అదేపనిగా వార్తలు ఇస్తున్నారు. రాష్ట్ర పరిధిలో అవసరమైన ప్రశ్నలకు జవాబు చెప్పడానికి వారు ఎన్నడూ నిరాకరించింది లేదు. ఆ అవసరం అంతకన్నా వుండదు. ఎటొచ్చి జాతీయంగా, అంతర్జాతీయంగా దుర్మార్గ రాజకీయాలనూ దుష్ట తంత్రాలను నిక్కచ్చిగా ఎదుర్కొనే వారిపై పాలకుల దాడి కొత్త కాదు. వైర్, న్యూస్‌క్లిక్ వంటివి అందుకు పదునైన ఆయుధాలుగా వున్నాయి గనకే ఈ దాడి సాగదీస్తున్నారు. తీస్తా సెతల్వాద్‌నూ అలాగే వేటాడటం చూస్తున్నాం. ఆమెతో పాటు గౌతమ్ నౌలఖా వంటివారి వివిధ సేవలకు ఈ ఖాతాల నుంచి మొత్తాలు జమపడితే అందులో ఏదో అక్రమం జరిగినట్టు చూపేందుకు అవస్థలు పడుతున్నారు. దేశ సంపదనూ విశాఖ ఉక్కు వంటి మహాసంస్థలనే అదానీలకు అప్పగిస్తూ వారిపై ప్రపంచ స్థాయిలో వచ్చిన తీవ్రారోపణలను, కుంభకోణాలను కప్పిపుచ్చుతున్న మోడీ సర్కారు...ప్రజల కోసం పోరాడే ప్రజాస్వామిక వాదులపైన, సంస్థలపైన అభాండాలు వేస్తూ అణచివేయాలనుకోవడం హాస్యాస్పదం. పలు మీడియా సంస్థలూ మేధావులు న్యూస్‌క్లిక్‌పై దాడిని ఖండిస్తూ ముందుకు రావడం హర్షణీయం.

# ధరాభారతం..

పెరుగుతున్న నిత్యావసరాల ధరలు సగటు భారతీయుడిని పీల్చి పిప్పి చేస్తున్నాయి. ఆదాయం అలాగే ఉండి, వ్యయం రెట్టింపవుతూ ఆర్థిక స్థితిని తలకిందులు చేస్తున్నాయి. ప్రస్తుతం రిటైల్ ద్రవ్యోల్బణం ఏడు శాతాన్ని దాటి పైపైకి పోతోంది. అది నాలుగు శాతంగా ఉండడం ఆర్థిక స్థితికి ఆరోగ్యకరం. ముఖ్యంగా పాలు, పప్పులు, ఆహార వస్తువుల ధరలు పెరిగిపోవడం ఆందోళనకరం. తిండి కోసం ధనం ఎక్కువగా వెచ్చించాల్సి రావడం వల్ల తక్కువ ఆహారం తీసుకోవడం, దాని వల్ల పోషకాహారలోపం మెల్లగా తలెత్తుతుంది. ఇప్పటికే మానవ అభివృద్ధి సూచీలో భారత్ పరిస్థితి మెరుగ్గా లేదు. బ్యాంకుల్లో కరెన్సీ లభ్యత, వడ్డీ రేట్లు తగ్గించడం, పెంచడం తరహా ఆర్థిక చర్యల్ని మించి ప్రభుత్వం చెయ్యాల్సిన సమగ్ర కార్యాచరణ చాలానే ఉంది. రానున్న ఖరీఫ్‌లో కూడా పంటలు బాగా వస్తాయన్న ఆశ లేదు. వర్షపాతం తక్కువ. ఉష్ణోగ్రతలు ఎక్కువ. దేశానికి అవసరమైన పంటల దిగుబడి, వైవిధ్యంపై దృష్టి పెట్టాలి. సాగుబడికి ఆర్థిక, వైజ్ఞానిక తోడ్పాటు అందించాలి. పంట నిల్వ సామర్థ్యం పెంచాలి. మార్కెట్ పెడపోకడల్ని నియంత్రించాలి. దిగుబడులపై ఆధారపడే స్థితి నుంచి స్వావలంబన దిశగా అడుగులు వేయాలి. దీర్ఘకాలిక లక్ష్యాల సాధనకు మొదటి అడుగులు బలంగా పడాలి. ప్రపంచ ఆర్థిక స్థితిగతులు, యుద్ధ రాజకీయాలు, పర్యావరణ మార్పులు ఎటూ మన చేతిలో ఉండేవి కావు. వాటి ప్రభావాన్ని తట్టుకొని ముందుకు సాగాలంటే ఉన్న వనరుల్ని సమర్థవంతంగా మార్చుకోవాలి. ఈ లోగా మానవ వనరుల అభివృద్ధికి పెద్ద పీట వెయ్యాలి. ధరల్ని అదుపులో ఉంచి, ఆహార లభ్యత పెంచడం ముఖ్యమైన అంశం. ధరాభారాల్ని ఉపేక్షించి, దూరాభారాల విజన్‌లని ఆవిష్కరించడం సాధ్యం కాదు.

# ఘనంగా రాజీవ్ గాంధీ 79వ జయంతి వేడుకలు



మంచిర్యాల టౌన్, ఆగస్టు 20, ప్రజాపాలన : జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఏఐసీసీ సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖలు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి రాజీవ్ గాంధీ అందించిన సేవలను కొనియాడారు భారతదేశం అభివృద్ధి చెందుతుంది అంటే అప్పటి రాజీవ్ గాంధీ దీర్ఘకాలిక ఆలోచనలు వ్యూహాలతోనే అని అలాగే యువత రాజకీయాల్లోకి రావాలి అని 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించడం జరిగిందని అన్నారు. ఈరోజు దేశంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందుతుంది అంటే ఆయన వల్లనే అని అన్నారు. ఈ కార్యక్రమంలో పి సి సి రాష్ట్ర కార్యదర్శి చిట్ల సత్యనారాయణ పిసిసి సభ్యులు కొండ చంద్రశేఖర్ మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వేములపల్లి సంజీవ్ మజీద్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రామగిరి బాణేష్ తదితరులు పాల్గొన్నారు.

## 25 నుంచి అపరాజిత దేవి విద్యాయాగ మహోత్సవ వేడుకలు



సంగారెడ్డి, ప్రజాపాలన ప్రతినిధి: సంగారెడ్డి మండలం ఫసల్ వాదిలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ఆశ్రమంలో ఈనెల 25 నుంచి 27వ తేదీ వరకు శ్రీ అపరాజితాదేవి విద్యాయాగ మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు విద్యాపీఠం వ్యవస్థాపకులు శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు. సంగారెడ్డి మండలం ఫసల్వాదిలోని ఆశ్రమంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు రోజులపాటు ఉదయం 8 నుంచి రాత్రి 10 గంటల వరకు అపరాజితాదేవికి విశేష పూజా కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. దేశంలోనే మొదటిసారిగా అపరాజిత దేవి దేవాలయ నిర్మాణం ఆశ్రమంలో జరుగుతుందని వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అనంతరం శ్రీ అపరాజితా దేవి విద్యాయాగ మహోత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో విద్యాపీఠం సభ్యులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీకి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, ఆగస్టు20 (ప్రజాపాలన ప్రతినిధి):భారతరత్న స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను రామంతాపూర్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఐటీ రంగాన్ని భారతదేశానికి పరిచయం చేసి విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని రాగిడి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.ప్రపంచంలో ఎక్కడో పుట్టిన కంప్యూటర్ రంగాన్ని మన దేశానికి పరిచయం చేసి ఎంతో మంది విద్యార్థులు సాంకేతిక విద్యను నేర్చుకులనేలా చేసింది రాజీవ్ గాంధీనే అని గుర్తు చేసారు. గ్రామాల అభివృద్ధికి రాజీవ్ గాంధీ ఎంతగానో కృషి చేశారని, ఐటీ రంగంలో నేడు ఇండియా అగ్రగామిగా ఉందంటే అది రాజీవ్ గాంధీ కృషి ఫలితమే అన్నారు. అభివృద్ధికోసం ఆఖరు రక్తపు బొట్టు వరకు దేశం కోసం ప్రాణాలు అర్పించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు వినోద్ ముదిరాజ్, రామంతాపూర్, హబ్సిగూడ డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్,కాలేరు జె నవీన్, టిపిసిసి మైనార్టీస్ జనరల్ సెక్రెటరీ సంజయ్ జైన్, టిపిసిసి మైనారిటీ జనరల్ సెక్రెటరీ షేక్ మాదర్ వలీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్, మురళీకృష్ణ ముదిరాజ్, శ్యాం కుమార్, మల్లేష్ యాదవ్ బి.ఎస్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

**పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు**



బోనకల్ ఆగస్టు 20 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని జానకిపురం గ్రామంలో ఆదివారం వివిధ పార్టీల నుండి జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు సమక్షంలో సుమారు 120 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. జడ్పీ చైర్మన్ లింగాల కమల్రాజు, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కెసిఆర్ సీఎంగా ఉండాలని, దళితులను, పేదలను పట్టించుకున్నది సీఎం కేసీఆర్ అని, రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే సీఎం కేసీఆర్ తోనే సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో గెలిస్తే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామంటూ మాయమాటలు చెప్పి ప్రజలను మభ్యపెడుతున్నారని, వారు చెప్పే మాయమాటలను నమ్మొద్దని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో మరింత అభివృద్ధి జరగాలంటే మధిర నియోజకవర్గం లో గులాబీ జెండా ఎగరవేసి సీఎం కేసీఆర్ కి కానుకగా ఇవ్వాలని తెలియజేశారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్లికార్జునరావు, కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండా,ఎస్సీ సెల్ జిల్లా నాయకులు గద్దల వెంకటేశ్వర్లు, రజక సంఘం నాయకులు తమ్మారపు బ్రహ్మయ్య, నాయకులు కరివేద సుధాకర్ ,వివిధ హోదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జన్నారంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



జన్నారం, ఆగస్టు 20, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధ్రువతార, ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు అని రాజీవ్ గాంధీ సేవలు గుర్తు చేసుకున్నారు., యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పిస్తూ యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొనేలా చేసిన సంస్కరణ కర్త రాజీవ్ గాంధీ అని అన్నారు.. భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆద్యుడు పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన నాయకుడు దేశ సౌభ్రాతృత్వం కాపాడడం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయులు, నవభారత నిర్మాత భారతరత్న దివంగత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని అన్నారు. అదేవిధంగా ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి దేశంలో సాంకేతిక విప్లవానికి రాజీవ్ గాంధీ నాంది పలికారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పెందుర్తి ప్రభాకర్, పురక బాపు రావు, సునీల్ జాదవ్, పొద్దుటూరి సతీష్ రెడ్డి, లింగంపల్లి చంద్రయ్య, మండల అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్, ఉపాధ్యక్షులు అంబడిపెల్లి మహేష్ , ప్రచార కార్యదర్శి ఎండి అజార్ ,రాయ మల్లు గౌడ్ ,భాగ్య రావు, తాటికొండ శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



మధిర ఆగస్టు 20 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు.. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ లిశ్రీ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మధిర మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారుఈ సందర్భంగా మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లితూమాటి నవీన్ రెడ్డిలి మాట్లాడుతూ.భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధ్రువతార, ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు, యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పిస్తూ యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొనేలా చేసిన సంస్కరణ కర్త రాజీవ్ గాంధీ గారు అని అన్నారు.భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆద్యుడు పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన నాయకుడు దేశ సౌభ్రాతృత్వం కాపాడడం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయులు, నవభారత నిర్మాత భారతరత్న దివంగత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికిన పాలనాధ్యక్షులు భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘనంగా నివాళులర్పిస్తూ, రాజీవ్ గాంధీ ప్రతి పేదవాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలోమున్సిపాలిటీ కౌన్సిలర్ లికోన ధని కుమార్లి ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లిఅద్దంకి రవి కుమార్,లి కాంగ్రెస్ నాయకులు లికర్నాటి రామారావు,పారుపల్లి విజయకుమార్, బుల్లెద్దు రాజేంద్ర, కోట నాగరాజు, ఆదిమూలం శ్రీనివాసరావు, మోదుగు బాబు, బండారు నరసింహారావు, సిద్ధంశెట్టి సందీప్, సంపంగి సైదులు, కర్నాటి అశోక్ ,నందిపాటి గోపి గద్దల ,విజయ్ గద్దల, దానయ్య ,గడ్డం దయానందరావు, లింగ పోగు శీను, ఎస్ వి వి నాయుడు, చేపల మడుగు శీను,లి మొదలగు వారు పాల్గొన్నారు

## వడ్డెర కులస్థుల సమస్యల పరిష్కారానికి కృషి: బండారి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, ఆగస్టు20 (ప్రజాప్షాలన ప్రతినిధి):వడ్డెర కులస్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీఎల్అర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.ఆదివారం రాధిక బ్యాక్ సైడ్ వద్ద వడ్డెర సంఘం రాష్ట్ర నాయకుడు బోదాసు లక్ష్మీ నారాయణ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వడ్డెర కులస్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం లక్ష్మారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు బోదాసు లక్ష్మీ నారాయణ,వరికుప్పల నర్సింహా,బొంత యాదయ్య,బొంత వెంకటేశ్, బోదాసు యాదగిరి, చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు బోదాసు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం



మధిర ఆగస్టు 20 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆర్కె ఫౌండేషన్ రితు పుట్టినరోజు సందర్భంగా ఏ దిక్కు లేక రక్తసంబంధీకులు ఎవరు అండలేక జీవత్సవాలుగా మిగిలిపోయిన మతిస్థిమితం లేని అభాగ్యులకు తోడుగా ఉన్న ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో ఈరోజ రీతు పుట్టినరోజు సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో మహోన్నతమైన అన్నదానం నిర్వహించారు కుటుంబ సభ్యులు. ఈ సందర్భంగా పుట్టినరోజు జరుపుకుంటున్న రీతుకు అభినందనలు తెలియజేస్తూ అన్నదానం నిర్వహించిన ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం పేదలకు అన్నదానం శుభదినం సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు మరియు జగదీష్ కి ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు దోర్నాల జ్యోతి రామకృష్ణ సుదర్శన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేటి నుంచి వైరాలో సోనియమ్మ సారె..

**కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు బాలాజీ నాయక్..**



వైరా, ఆగస్టు 20 (ప్రజాపాలన న్యూస్): శ్రావణమాసం సందర్భంగా వైరా నియోజకవర్గంలో నేటి నుంచి ఆడపడుచులకు సోనియమ్మ సారే కార్యక్రమం చేపడుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిషాన్ సెల్ ఉపాధ్యక్షులు, వైరా నియోజకవర్గ నాయకులు బానోతు బాలాజీ నాయక్ తెలిపారు. ఈ మేరకు ఎసిసి ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ ఫోటోతో కూడిన ప్రచార రథాన్ని ఆయన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ శ్రావణమాసం సందర్భంగా వైరా నియోజకవర్గంలో ప్రతి ఇంటిని ఆడపడుచులను కలుసుకొని సోనియమ్మ సారే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని అమలు చేస్తామన్నారు. ఈ ప్రాంత మహిళలు, ఆడపడుచులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బీసీలు ఐక్యతతో రాజ్యాధికారాన్ని సాధించుకోవాలి

**బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్**

**బీసీలకు బీసీ బందు10 లక్షలు ఇవ్వాలి**

ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు20 (ప్రజాపాలన,ప్రతినిధి) : బీసీ లందరికీ



బీసీ బందు వెంటనే రూ లక్షలు ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రూప్నర్ రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని కొండపల్లి గ్రామంలో బీసీ సంక్షేమ సంఘంనాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ బీసీలలో చాలా వెనుకబడిన వారు, నిరుద్యోగులు ఉన్నారని, వెంటనే వారిని ప్రభుత్వం గుర్తించి రూ 10 లక్షల బీసీ బందు ప్రకటించాలని అన్నారు. బీసీల సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే బహుజనులకి రాజ్యాధికారం కావాలని ఆ దిశగా మనం ఇప్పటి నుండే అడుగులు వేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ,లు కలిసి రాజ్యాధికారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ లా, ఆలోచన విధానంతో ముందుకు పోతున్నామని ప్రతి ఒక్కరు ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలన్నారు. కొండపల్లి గ్రామంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని కనీసం రోడ్డు సౌకర్యం కూడా లేదని, ఎన్నికలముందు ఇచ్చిన హామీలు, ఎన్నికల తర్వాత ప్రజా ప్రతినిధులు కూడా గ్రామాన్ని పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో మాలి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేష్,శంకర్ పటేల్,ఈసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్, రైతు జిల్లా అధ్యక్షులు మారుతి పటేల్, మండల అధ్యక్షుడు సిరికొండ సాయి కృష్ణ, ఎంపీటీసీ రఘుపతి,సర్పంచ్ బుచ్చయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఇకపై.. బహుజన పోరాటం

# అధికారం కోసమే...

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటి వరకు రెండు తెలుగు



రాష్ట్రాలలో 7 లక్షల సభ్యత్వాలు దాటాయని, పది లక్షల సభ్యత్వాలు చేరుకోగానే పార్టీని ప్రకటించనున్నట్లు ఆయన తెలిపారు. కనీసం కులం సర్టిఫికెట్ కూడా తీసుకోలేని దౌర్భాగ్యం ఇంకెన్నాళ్లు అని ప్రశ్నించారు. బహుజన సమస్యలు తీర్చలేని పార్టీలను అందలం ఎక్కించడం మానుకుని బహుజనుల పార్టీగా వస్తున్న నూతన రాజకీయ పార్టీ కి అండగా నిలవాలన్నారు. బీసీ ముఖ్యమంత్రి, సమతా కులం ఏర్పాటు, మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు ఎస్ సి, ఎస్ టి, క్రిస్టియన్, ముస్లిం లకు ప్రత్యేక నియోజకవర్గాలు, రిజర్వేషన్ వల్ల బాధపడుతున్న ఒ సి లను ఎ బి సి డి లు గా విభజన, కుల రహిత సమాజం కోసం కులాంతర వివాహాలు చేసుకున్న వారికి సమతా కులం అనే నూతన కులం ఏర్పాటు తమ నూతన రాజకీయ పార్టీ ఎజెండాలో భాగమని, ఉచిత విద్య, ఉచిత వైద్యం ప్రజలకు అందేలా చేస్తామని నిజాయితీగా పార్టీ అభ్యున్నతికి, బహుజన



రాజ్యాధికారం కోసం పోరాటం చేసే వారికి పార్టీలో అత్యున్నత స్థానాలు కల్పిస్తామన్నారు. ఇకనుండి బహుజనులు ఓటర్లుగా మాత్రమే కాదు నాయకులుగా ఎదగాలన్నారు. అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ బహుజనులకు పార్స్ ఒక అద్భుతమైన వరం అని, నేటి వరకు విద్య, ఐక్యత లేక వెనకబడి పోయామని అంబేద్కర్, పూలే లాంటి మహనీయుల ఆశయాలు స్ఫూర్తి గా తీసుకొని వస్తున్న నూతన




పార్టీ వెంట నడుస్తామని తెలిపారు. నేటి వరకు ఎన్నో పార్టీల జెండాలు పట్టుకున్నా బహుజనులకు ఒరిగింది ఏమి లేదని, ఇకనుండి మన బహుజన పార్టీ జెండాతో అసెంబ్లీలో ప్రతీ కులం వారికి ప్రాతినిధ్యం దొరికేలా చేస్తామన్నారు. మైనార్టీ, దళిత బహుజనులపై దాడులు ఇంకా జరుగుతూనే ఉన్నాయన్నారు. ఓట్లు కొనే విధానం పోవాలని, డబ్బున్నోళ్లు మాత్రమే కాకుండా పేదలకు కూడా చట్ట సభల్లో అడుగు పెట్టేలా నూతన రాజకీయ పార్టీ అవకాశం కల్పిస్తుందన్నారు. డాక్టర్ ఇస్లాముద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాటం చేశామని, ఆ పోరాటంలో పాల్గొన్న తన లాంటి వారిపై ఇంకా కేసులు నడుస్తూనే ఉన్నాయన్నారు. ఎన్నికలు దగ్గరకు రావడం తోనే ముఖ్యమంత్రికి ముస్లింలు గుర్తుకొచ్చారని, తాను త్వరలో పది ప్రశ్నలు ముఖ్యమంత్రికి వేయబోతున్నానని వాటికి సమాధానం చెప్పాలని ఆయన తెలిపారు. ప్రశ్నించే వారిపై దాడులు తగవన్నారు. దళితుల కంటే ముస్లింలు హీనంగా బతుకుతున్నారని, 80 వేల పుస్తకాలు చదివిన సీఎం రాజ్యాంగాన్ని చదవలేదా అని ప్రశ్నించారు.





తెలంగాణ లో రైతులకు ఎన్ని సీట్లు ఇస్తారో సీఎం చెప్పాలని, నూతన రాజకీయ పార్టీ అందరికి అండగా నిలుస్తుందని ఆయన తెలిపారు. నేరెళ్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ సమావేశంలో పాల్గొన్న




మహిళా సోదరీమణులకు ధన్యవాదాలు తెలిపారు. రాజ్యాంగ బద్ధంగా ఎస్ సి, ఎస్ టి స్థానాలలో గెలిచిన వారు కూడా మన వారికి ఆపద సమయంలో స్పందించక పోవడం అన్యాయం అన్నారు. వచ్చే ఎన్నికల్లో టికెట్లు రావేమో అన్న భయంతోనే వారు స్పందించట్లేదన్నారు. ఎల్ బి నగర్ లో గిరిజన మహిళపై జరిగిన దాడికి ఏ ఒక్క పార్టీ స్పందించక పోవడం దారుణం అన్నారు. ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించుకొని మన కోసం పాటు పడే వారిని ఎన్నుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పార్స్ నాయకులు బొజ్జ భిక్షమయ్య, స్నేహ సంస్థల హెచ్ ఆర్ పద్మశర్మ, బహుజన నాయకుడు రఘు తదితరులు ప్రసంగించగా పార్స్ డైరెక్టర్ రామకృష్ణ, ఒ. నాగేశ్వరరావు, కుసుమ భోగరాజు, అడ్వకేట్ నర్రి స్వామి, పార్స్ అధికార ప్రతినిధి ఎల్లా కృష్ణ, సుదర్శన్, సాయిలు, మాణిక్యరావు, ప్రభాకర్ రావు, రామ్మోహన్ రాజు, మోజస్, సతీష్, స్నేహ గ్రూప్ జనరల్ మేనేజర్ రాముడు లతో పాటు పెద్ద ఎత్తున ముస్లిం మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## పెద్ద వెంకటేశ్వర్లు మరణం పార్టీకి తీరని లోటు: సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



బోనకల్, ఆగస్టు 20 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, సిపిఐ సీనియర్ నాయకులు వంగాల పెద్ద వెంకటేశ్వర్లు (93) అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందారు. మృతదేహాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతదేహానికి సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సీపీఐ మండల నాయకులు పారుపల్లి నరసింహారావు ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. మృతునికి నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు. ఈ సందర్భంగా పోటు ప్రసాద్ మాట్లాడుతూ పెద్ద వెంకటేశ్వర్లు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవాడని, వెంకటేశ్వర్లు మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు, సొసైటి డైరక్టర్ ఏనుగు గాంధీ, కొంగర రామారావు, ఉపసర్పంచ్ పారుపల్లి కరుణ, కొంగర కృష్ణయ్య, బ్రాహ్మణపల్లి శాఖ కార్యదర్శి గుడిడె కృష్ణ, మాజీ సర్పంచ్ గుడిదే శేషులు, కుమారులు వంగాల నరసింహ, వంగాల రామారావు, కుటుంబసభ్యులు సొసైటీ డైరక్టర్ వంగాల శివపార్వతి తదితరులున్నారు.

## తూటి కుంట్ల గ్రామంలో సిఎస్సి హెల్త్ కేర్ వారి వైద్య శిబిరం



బోనకల్, ఆగస్టు 20 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని తూటి కుంట్ల గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఆదివారం సి ఎస్ సి వారి హెల్త్ కేర్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో పరీక్షలు చేసిన వారికి రిపోర్టు లను సర్పంచ్ నోముల వెంకట నర్సమ్మ, ఎంపీపీ సౌబాగ్యమ్మ శిబిర%శి%లో దాదాపు 50 రకాల పరీక్షలు నిర్వహిస్తూ, వైద్య పరీక్షలను లేబర్ కార్డు కలిగి ఉన్నవారికి ఉచితంగా చేస్తున్నామని తెలియజేశారు. క్యాంప్ ఇంచార్జ్ జి .శ్రీనివాసరావు మాట్లాడుతూ లేబర్ కార్డు ఉన్నవారికి మాత్రమే వైద్య పరీక్షలు నిర్వహిస్తామని, కావున లేబర్ కార్డు ఉన్న వారు దాని ప్రాధాన్యత తెలుసుకొని వైద్య శిబిరం వద్దకి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. డాక్టర్ సాయికిరణ్ , వారి బృందం చేస్తున్న వైద్య సేవలను సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో క్యాంపు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ బచావో ఉద్యమానికి సిద్ధం కావాలి

### మాజీ ఎమ్మెల్యే మృత్యుంజయం




సంగారెడ్డి, ప్రజాపాలన ప్రతినిధి : ప్రభుత్వ భూములను అమ్ముకుంటున్న బిఆర్ఎస్ ప్రభుత్వంపై తిరగబడి రాష్ట్రంలో ప్రజలు భూములు కాపాడుకోవాలని, అమరుల త్యాగాలు, ఉద్యమకారుల ఆకాంక్షాల కోసం ఉవ్వెత్తున తెలంగాణ బచావో ఉద్యమానికి సిద్దం కావాలని మృత్యుంజయం పిలుపునిచ్చారు. ఆదివారం కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ శివారులోని శ్రీ కృష్ణ ఫంక్షన్ హాల్లో జాక్ స్టేట్ కో కన్వీనర్ పాత దొడ్డి తుల్జారెడ్డి అధ్యక్షతన తెలంగాణ అమరుల ఆశయాల సాధన తుది దశ పోరాటం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరుల త్యాగాలు ఉద్యమ కారుల ఆకాంక్షలు నెర వేరేందుకు వంద రోజుల ప్రణాళికను తయారు చేసి ప్రతి నియోజకవర్గం, మండలాల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి ఉద్యమకారులకు జరగిన అన్యాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. జాక్ వైస్ చైర్మెన్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ కోసం పోరాడిన అమరులను, ఉద్యమకారులను పూర్తిగా మరిచి అమరుల కుటుంబాలను, ఉద్యమకారుల కుటుంబాలను అన్యాయం చేసిన ఘనత సిఎం కెసీఆర్ కే దక్కిందని విమర్శించారు. ఒక కుటుంబంలో తెలంగాణ రాష్ట్రం బందీ అయిందని, ప్రజలంతా పిడికిలి బిగించి కుటుంబ పాలనను బొంద పెట్టాలని ఆయన ఘాటైన వ్యాఖ్యలు చేశారు. జాక్ కో కన్వీనర్ తుల్జారెడ్డి మాట్లాడుతూ ధరణి పేరుతో ప్రజలను ఆగం చేస్తున్నారని, భూములను కబ్జాలు చేస్తూన్నారని, ఉద్యమకారులకు అన్యాయం చేసి తెలంగాణ ద్రోహులతో రాష్ట్ర కేబినేట్ బిఆర్ఎస్ పార్టీ నిండి పోయిందన్నారు. బిజెపి అసెంబ్లీ ఇంఛార్జి దేశపాండే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల్లో చైతన్యం రావాలని, బిఆర్ఎస్ మోసాలతో రాష్ట్రంను ఆగం చేస్తున్నారన్నారు. ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం చేసిన వారంతా ఆర్థికంగా దెబ్బతిని ఇబ్బందుల్లో ఉన్నారని, తెలంగాణ ద్రోహులు మాత్రం రాష్ట్రాన్నీ భూములను దోచుకుంటూ అవినీతి పాలన కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు యుగంధర్, రాములు, శివకుమార్, లాజర్, మురళీధర్ దేష్ పాండే, రాంరెడ్డి, ఆర్.లక్ష్మి, నర్సింగ్ రావు, , రాచిరెడ్డి, సత్తయ్య యాదవ్, అరుణ, దప్పు రాజు, బిఎస్పీ నాయకులు మల్లయ్య తదితరులున్నారు.

# ఉపాధి వేతనాలకు 'హామీ' ఏది ?

(మొదటి పేజీ తరువాయి)

చెందిన ఐదు రాష్ట్రాలు ఉండడం ఓ విశేషమైతే, వాటిలో సైతం లక్షలాది మంది లబ్దిదారులు ఇప్పటికీ అనుసంధానం కోసం వేచి చూడాల్సి రావడం దురదృష్టకరం.

**గడువు సమీపిస్తున్నా...**

దేశవ్యాప్తంగా 14.4 కోట్ల మంది క్రియాశీలక కార్మికులు, 2.89 మంది కార్మికులకు ఇప్పటికీ ఈ వ్యవస్థతో అనుసంధానం జరగలేదని అధికారిక గణాంకాలే చెబుతున్నాయి. ఆధార్ ఆధారిత అనుసంధానాన్ని తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరిలోనే ఆదేశాలు జారీ చేసింది. అయితే దీనిపై పలు ఫిర్యాదులు అందడంతో అనేక పర్యాయాలు గడువు పెంచారు. తాజా గడువు ప్రకారం ఈ నెల 31లోగా కార్మికులు ఎబీపీఎన్‌తో అనుసంధానం కావాల్సి ఉంది. చట్ట ప్రకారం పని చేసిన పదిహేను రోజులలో కార్మికులకు వేతనాలు చెల్లించాల్సి ఉంది. అయితే చెల్లింపులలో జాప్యం జరుగుతోంది. ఆధార్ ఆధారిత చెల్లింపుల వ్యవస్థ దీనికి మరో అడ్డంకిగా మారింది. చాలా మంది కార్మికులు ఆధార్ సీడింగ్‌ను, ప్రమాణీకరణ (అథెంటికేషన్) ప్రక్రియను పూర్తి చేయలేకపోయారు. అవి పూర్తి చేస్తేనే వారికి వేతనాలు అందుతాయి. ఉదాహరణకు ఒక్క తెలంగాణలోనే ఆగస్ట్ రెండో వారం నాటికి సుమారు 41.99 లక్షల మంది (క్రియాశీలక కార్మికులతో కలిపి) కార్మికులకు అనుసంధానాలు పూర్తి కాలేదు. జాబ్ కార్డులు జారీ అయిన వారిని మొత్తం కార్మికులుగా (టోటల్ వర్కర్స్), 2022-23లో పని చేసిన వారిని క్రియాశీలక కార్మికులుగా (యాక్టివ్ వర్కర్స్) పరిగణిస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాలలో ఈ నెల 17వ తేదీ నాటికి 3,57,25,047 మంది క్రియాశీలక కార్మికులు ఉండగా, వారిలో 3,56,38,420 మందికి సీడింగ్ పూర్తయింది. 3,51,52,392 మంది ప్రామాణీకరణ ప్రక్రియ పూర్తి చేశారు. మొత్తంగా 3,36,42,935 మంది ఎబిపిఎన్‌తో అనుసంధానం అయ్యారు. ఇంకా అర్హత సాధించని వారి సంఖ్య 20,82,112.

**చిన్న చిన్న కారణాలతో...**

ఫిబ్రవరి వరకూ కార్మికుల బ్యాంక్ ఖాతాలలో వేతనాలు జమ చేసే వారు. ఆధార్ ఆధారిత చెల్లింపులు కూడా చేసేవారు. ఎబిపిఎస్‌తో అనుసంధానంపై ప్రకటన చేసే సమయానికి కేవలం మూడో వంతు క్రియాశీలక కార్మికులు మాత్రమే అర్హులుగా తేలారు. ఎబిపిఎస్‌కు అర్హులు కావాలంటే కార్మికుల జాబ్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు ఆధార్‌తో సీడింగ్ కావాల్సి ఉంటుంది. ఆ తర్వాత ప్రామాణీకరణ ప్రక్రియను పూర్తి చేయాలి. ఈ సంక్లిష్ట ప్రక్రియ కారణంగా అనేక జాబ్ కార్డులను పొరబాటుగా తొలగించారు. అక్షర దోషాలు, చిన్న చిన్న తప్పి దాలను కారణంగా చూపారు. ఉదాహరణకు తెలంగాణలోని నారాయణ్‌పేట్ జిల్లాకు చెందిన 22 సంవత్సరాల యువకుడు, ఆమె తల్లిదండ్రులు ఉపాధి పథకం పైనే ఎక్కువగా ఆధారపడుతూ జీవనం సాగిస్తున్నారు. వారికి ఎబీపీఎస్‌తో అనుసంధానానికి అవసరమైన జాబ్ కార్డులు, ఆధార్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు ఉన్నప్పటికీ యువకుడి జాబ్ కార్డును అకస్మాత్తుగా తొలగించారు. దీంతో అతను ఉపాధి హామీ పథకం కింద పనికి అనర్హుడు అయ్యాడు. గత వేసవిలో నెల రోజులు పని చేసినా వేతనం ఇవ్వలేదని, చివరికి జాబ్ కార్డు రద్దయిందని చెప్పారని అతను ఆవేదన వ్యక్తం చేశాడు. పనికి వెళ్లినప్పుడు మస్టర్ రోల్‌లో పేరు కనిపించని సందర్భంలో మాత్రమే క్రియాశీలక కార్మికులకు జాబ్ కార్డులో సమస్య ఉన్నదని అర్థమవుతోంది. అక్షర దోషాలు, పురుషుడు లేక స్త్రీ అనే విషయాన్ని తప్పుగా నమోదు చేయడం వంటి చిన్న చిన్న కారణాలతో జాబ్ కార్డులు ఆధార్‌తో సీడింగ్ కావడం లేదు. ఆధార్‌ను ప్రజా పంపిణీ వ్యవస్థతో, ఓటర్ ఐడీ కార్డులతో అనుసంధానం చేసే సమయంలో కూడా ఇలాంటి చిన్న చిన్న తప్పులే సమస్యలకు కారణమవుతున్నాయి. ఒకసారి ఆధార్‌ను తప్పుగా అనుసంధానం చేసినా, పొరబాటున తొలగించినా, సీడింగ్ లేదా ప్రమాణీకరణ ప్రక్రియలో తేడాలు ఉన్నా సమస్యను పరిష్కరించడం అంత తేలిక కాదు. కొన్ని సందర్భాలలో ఫిర్యాదులు వచ్చినప్పుడు కార్మికుడు చనిపోయాడనో లేదా పని చేయడానకి ఇష్టపడడం లేదనో చెప్పి జాబ్ కార్డులను అధికారులు తొలగిస్తున్నారు. సమస్యను పరిష్కరించే ఓపిక, సహనం లేకనే వారు ఇలా కార్డుల తొలగింపునకు పూనుకుంటున్నారు. ఆగస్ట్ 3వ తేదీ నాటికి దేశవ్యాప్తంగా 33.23 లక్షల కార్డులను తొలగించారని కేంద్ర ప్రభుత్వం లోక్‌సభకు తెలియజేసింది. అసలు జాబ్ కార్డులను తొలగించాలంటే కొన్ని నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. కానీ వాటిని పాటిస్తున్న దాఖలాలు కన్పించడం లేదు.

**ఈ సమస్యలు కూడా...**


అసలు ఆధార్ సీడింగ్, ప్రామాణీకరణ ప్రక్రియ సరిగా జరిగాయా లేదా అనే విషయం కూడా కార్మికులకు తెలియడం లేదు. తగిన సాంకేతిక పరిజ్ఞానం వారిలో లేకపోవడవే దీనికి కారణం. ఎబిపిఎస్ గుర్తించిన బ్యాంక్ ఖాతాను నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) మ్యాపర్‌తో అనుసంధానం చేయాల్సి ఉంటుంది. కార్మికులకు పలు బ్యాంక్ ఖాతాలు ఉంటే తాజాగా మ్యాపింగ్ జరిపిన ఖాతాలోనే వేతనాలు జమ చేస్తారు.

## మెగా అభిమానుల సేవలు అభినందనీయం




నరసాపురం, ఆగష్టు 20 (ప్రజాపాలన ప్రతినిధి) :మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన అభిమానులు వారం రోజులపాటు చేపట్టిన సేవా కార్యక్రమాలు అభినందనీయమని జనసేన పార్టీ రాష్ట్ర పిఎసి సభ్యుడు, నరసాపురం నియోజకవర్గ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ అన్నారు. మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలలో భాగంగా 5 వ రోజు ఆదివారం నరసాపురం మండలం చిట్టవరం గ్రామంలో అంజనాపుత్ర చిరంజీవి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యతతో మెగాస్టార్ చిరంజీవి చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకుని ఆయన అభిమానులు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో పట్టణానికి చెందిన శ్రీ బాలాజీ ఆర్థోపెడిక్ అండ్ డెంటల్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కె.వి కుసుమేశ్వరరావు వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో సుమారు 200 మందికి ఎముకల సాంద్రత, న్యూరోపతి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు కోపల్లి శ్రీనివాస్, పొలిశెట్టి సత్తిబాబు, చల్లా హేమ, దాసరి కృష్ణాజి, పులపర్తి సుబ్బారావు, కర్రా శ్రీను, పైడికొండల కృష్ణ, పొలిశెట్టి మాణిక్యాలరావు, చెన్నంచెట్టి నాగు, పిల్లా శ్రీహరి, జడ్డు సత్తిబాబు, లక్కు బాబి, పోలిశెట్టి బాబీ, కర్రా సూరిబాబు, కొప్పిరెడ్డి హరి, గంగాధర్, కూనపురెడ్డి రామకృష్ణ, కర్రా సూర్యతేజ, కేసరి రంగబాబు, పోలిశెట్టి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## సీఐగా పదోన్నతి పొందిన దస్తగిరికి ఘన సన్మానం



ఎమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి : అనంతపురం జిల్లాలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (యస్ ఐ) గా విధులు నిర్వహిస్తున్న ఎమ్మిగనూరు మండలం, కె. తిమ్మాపురం గ్రామానికి చెందిన కురువ దస్తగిరి గారు సర్కిల్ ఇన్ స్పెక్టర్ (సి ఐ) గా పదోన్నతి పొందడంతో ఆదివారం తన స్నేహితులు అయిన ఇంటర్ అండ్ డిగ్రీ బ్యాచ్ మేట్స్ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించి అభిమానం చాటుకున్నారు. ఈ సన్మాన కార్యక్రమానికి స్నేహితులు, శ్రేయోభిలాషులు, బంధువులు, వివిధ సంఘాల నేతలు హాజరై శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి, పూలమాలలు వేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా దస్తగిరి స్నేహితులు టిడిపి నేత కదిరికోట ఆదెన్న, ఎమ్మిగనూరు మండలం టిడిపి అధ్యక్షులు డా.పార్లపల్లి మల్లికార్జున న్యాయవాది రషీద్లు మాట్లాడుతూ... పోలీస్ శాఖలో దస్తగిరి ఉన్నత శిఖరాలను అధిరోహించి విధుల నిర్వహణలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా సేవలందించి పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో... ఇంటర్ అండ్ డిగ్రీ బ్యాచ్ మేట్స్ గువ్వలదొడ్డి విజయభాస్కర్ గౌడ్, వెంకటాపురం భోజప్ప, చాంద్, యాపిల్ డయాగ్నస్టిక్ అధినేత కురువ బీరప్ప, దైవందిన్నె వి. ఆర్.ఓ.చిన్న ఈరన్న, తిమ్మలమ్మ, సరస్వతి తది తరులు పాల్గొన్నారు.

## చంద్రగిరిలో వేడుకగా మహాభారత ఉత్సవాలు



తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, ఆగస్టు 20 (ప్రజాపాలన న్యూస్): చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి చంద్రగిరిలో జరుగు మహాభారత ఉత్సవంలో, అర్జున తపస్మాన్ ఘట్టంలో పాల్గొని, సారెను సమర్పించారు. పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఏడాది మహాభారత ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహించుకుందామనీ తెలిపారు.అదేవిధంగా రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ప్రశాంతంగా ఉండేటట్లు ఆశీర్వదించాలని ఆ దేవదేవుని ప్రార్థించారు.

## ఐటి సంస్కరణలుతో యువతకు ఉపాధి అవకాశాలు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీకేదక్కింది మందా వజ్ర య్య



కంచికచర్ల ఆగష్టు 20 ప్రజాపాలన ప్రతినిధి దేశాన్ని అ న్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు ఐటి సం స్కరణలు తెచ్చి యువతకు ఉపాధి కలిగేలా చేసిన ఘనత మాజీ ప్రధాని, భారత రత్న రాజీవ్ గాంధీకే దక్కుతుందని మందా వజ్రయ్య పేర్కొన్నారు రాజీవ్ గాంధీ 79వ జయంతిని పురస్కరించుకుని కంచికచర్ల పట్టణం చెవిటికల్లు సెంటర్ వద్ద గల రాజీవ్ గాంధీ వి గ్రహానికి ఆదివారం పూలమాలలు వేసి ఘనంగా ని వాళులు అర్పించారు. ఈ సందర్భంగామందావజ్రయ్య మాట్లాడుతూయువతను రాజకీయ రంగంలో ప్రోత్స హించడంతో సైన్స్ %డ% టెక్నాలజీతో పాటు ఐటి రంగం, కంప్యూటర్ రంగం ను తెచ్చి పరిచయం చేసింది రాజీ వ్ గాంధీయేనన్నారు. 18 సంవత్సరాలకే యువతకు ఓటు హక్కు కల్పించిన ఘనత కూడా ఆయనకే ద క్కుతుందన్నారు. గ్రామ పంచాయతీలకు నేరుగా కేం ద్ర ప్రభుత్వం నుంచి నిధులు అందేలా సంస్కరణలు చేసి చూపించారన్నారు. 73, 74 రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీల పరిరక్షణ, సర్పంచ్‌లకు అధికా రాలు కట్టబెట్టి గ్రామాలు అభివృద్ధి చేసేందుకు అవకా శం కల్పించారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనన్నారు.దేశం కోసం సర్వం త్యాగాలు చేసిన మహనీయులందరూ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారేన న్నారు. గాంధీ, నెహ్రూ కుటుంబాలు తమ ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి పాలన సాగించాయన్నారు.ఈ దేశం కోసమే రాజీవ్ ప్రాణాలు అర్పించారని,చిన్న వ యసులోనే హత్య గావింపుబడతం మన దేశానికీ, కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు అని అన్నారు.ఈ కార్య క్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వేల్పుల. శివ కృష్ణ, సీనియర్ నాయకులు సూదుల. పూర్ణచంద్రరా వు, గోగినేని వెంకటేశ్వరరావు, నాగులు మీరా, బ్రహ్మం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డదారులు తొక్కారు: మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



వీరులపాడు ఆగస్టు 20 ప్రజా పాలన ప్రతినిధిమండ ల పరిధిలోనిదాచవరం గ్రామం నందు ఆదివారం స ర్పంచ్ ఉప ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరపున అభ్యర్థిగా పోటీ చేసిన తోట రవి నివాసంలో స్థానిక తెదేపా నేతలతో కలిసి మీడియా సమావేశంలో మా జీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య మాట్డాడుతూనాలుగేళ్లుగా దాచవరం గ్రామం అంటే తెలియని ఇద్ద రు ప్రజాప్రతినిధులు ఈ నాలుగు రోజులలో ఇక్కడి క్కడే పిచ్చి పట్టినట్లుగా ఎందుకు తిరిగారని ప్రశ్నించా రుఅర్ధరాత్రులు,వేకువజామున మీ నాయకులు మీరు ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఒక్కరి సంక్షేమాలు తీసే స్తామని ప్రలోభాలకు గురిచేసి గ్రామస్తులను భయ భ్రాంతులకు గురి చేయడం ఎవరికీ తెలియని విష యం అనుకుంటున్నారుమీరు మాకు ఓట్లు వేయక పోతే మీ ఇళ్లలోనే గంజాయి వేసి తిరిగి మీ పైన కేసు లు పెడతామని ప్రజలను భయకంపితులను చేయలే దా మీరు అని అధికారం పక్షాన్ని నిలదీశారుఈ చిన్న గ్రామ పంచాయతీకి అక్షరాల 40 లక్షల రూపాయలు ఖర్చు చేయడం ఇంటింటికి తిరిగి పోలీస్ యంత్రాం గాన్ని అడ్డుపెట్టుకొని మీరు డబ్బులు పంచారన్నారు. ఎన్నికలకు ఓట్లు అడగడానికి వెళ్లేముందు మేము ఈ విధంగా అభివృద్ధి చేశాము. రానున్న రోజులలో ఈ వి ధంగా చేస్తాము అని చెప్పి సాంప్రదాయకంగా ఓట్లను అడగాలే తప్పా. మీరు ఓటు వేయకపోతేసంక్షేమాలు తీసేస్తాము,మీపైనే కేసు పెడతాము అని బెదిరిం చ డం ఈ కాలపు రాజకీయాలలోనే చూస్తున్నామన్నా రుదాచవరం సాధారణ పంచాయతీ ఎన్నికలలో మీ మెజారిటీ 80 ఓట్లు, ఇప్పుడు ఉప ఎన్నికలలో మీ మె జారిటీ 29 ఓట్లుఅంటే ప్రజలు మిమ్మల్ని స్వాగతిం చారా? లేదా తిరస్కరించారా రాజనీతి శాస్త్రాలు చ దువుకున్న మీకు ఈ విషయం తెలియకపోవడం ని జంగా చాలా హాస్యాస్పదం అన్నారుఅధికారం ఎవ రికి శాశ్వతం కాదు. ఆ భ్రమలోనే ఉంటూ మీరు కల లు కంటున్నారు అధికారం మీ శాశ్వతం అని, అది కొ ద్ది రోజులలోనే ప్రజలు మిమ్మల్ని తిప్పి కొట్టి అధికార హీనులను చేయటం తథ్యం. వైసిపి పార్టీని బంగాళా ఖాతంలో కలపనున్నారని ఈ సందర్భంగా హెచ్చరిం చారు.

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నూతన ఒరవడి సృష్టించారు: ప్రభుత్వవిప్, సామినేనిఉదయభాను



జగ్గయ్యపేట ఆగస్టు 20 ప్రజా పాలన ప్రతినిధి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా పట్ట ణ పరిధిలోని ఏడవ వార్డులో ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను పాల్గొని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ ఫలాలను గురించి వివరించారు ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో ప్రతి ఇంట ఆనందాలు వెల్లువెత్తుతున్నా యని ప్రతి కుటుంబానికి వివిధ సంక్షేమ పథకాల ద్వా రా లక్ష రూపాయలకు పైగా లబ్ధి చేకూరింది అన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వంలో ఇంతటి సంక్షేమాన్ని ఏ ఇంటికి చేకూరలేదని కేవలం మన జగనన్న ప్రభుత్వం లో మాత్రమే సంక్షేమం అందిందని అన్నారు.కొత్త బం గారుపేట నందు స్థానికులు డ్రైనేజీ, రోడ్డు సమస్యలు కావాలని తెలుపగా అధికారులతో మాట్లాడి ఆ సమ స్యలను పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు పెంటి శ్రీనివాస్,సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్ర,మార్కెట్ వైస్ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం,యార్డ్ డైరెక్టర్ గోలి రామేశ్వరి,నాయకులు,సచివాలయ కన్వీ నర్లు,గృహసారధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ గర్జనకు అధిక సంఖ్యలో తరలిరావాలి

### పద్మశాలియ సంఘం నాయకుల సమావేశంలో మంత్రి అంబటి




సత్తెనపల్లి : ప్రజాపాలన:ఈ 22వ తేదీన జరగనున్న బీసీ గర్జనకు పట్టణము నుండి బడుగు బలహీన వర్గాల అత్యధిక సంఖ్యలో తరలి రావాలని రాష్ట్ర జలవనరులశాఖ మాత్యులు అంబటి రాంబాబు కోరారు ఆదివారం పట్టణ కార్యాలయంలో పద్మశాలి సంఘం నియోజవర్గ స్థాయి నేతలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో పద్మశాలీలకు రెండు కౌన్సిలర్ స్థానాలు ఇవ్వగా 2 విజయవంతంగా గెలుచుకొని పార్టీకి అండగా నిలిచారన్నారు. మీరందరి సహకారంతో అధిక సంఖ్యలో శరభయ్య ప్రాంగణంలో జరిగే సభకు విశేష సంఖ్యలో తరలిరావాలని సూచించారు,: ఈ సందర్భంగా బీసీ సమాజిక వర్గానికి పద్మశాలీలకు ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు వివరించారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో వారికి ఇస్తున్న ప్రాధాన్యతని తెలిపారు. నియోజకవర్గంలో నిమ్మకాయల రాజనారాయణకు, నాగార్జున యాదవ్ కు అత్యంత కీలకమైన రెండు నామినేషన్ చైర్మన్ పదవులను కేటాయించడం బీసీ సామాజిక వర్గానికి జరుగుతున్న సన్మానంగా భావించాలని కోరారు. యర్రంవెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అనేక సంస్కరణల ప్రవేశ పెట్టి క్షేత్రస్థాయిలోనే ప్రజలకు అవసరమైన అన్ని వసతులు అన్ని వర్గాలకు సమాన ప్రధాన ఇతర కల్పించిందన్నారు బలుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్ని అందిస్తున్నారని జగన్మోహన్ రెడ్డిని కొనియాడారు. నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యువ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బిసి వర్గానికి ఎన్ని సీట్లు కేటాయించారు, బీసీలకు ఇస్తున్న ప్రాముఖ్యతను గురించి, కార్పొరేషన్ల పదవుల గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ లు అవ్వారు, శ్రీను, కాకుమాను రవి ,మాజీ కౌన్సిలర్ భద్రయ్య, పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు

## అహంకారానికి, ఆత్మాభిమానానికి మధ్య జరిగిన ఉప ఎన్నిక: ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ ఆగస్టు 20 ప్రజా పాలన ప్రతినిధి శనివా రం జరిగిన వీరులపాడు మండలంలోని దాచివరం గ్రా మపంచాయతీ ఎన్నికల దృష్టిలో పెట్టుకొని స్థానిక ఎ మ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూఈ ఉప ఎన్నికలు అహంకారానికి ఆత్మాభిమానానికి జ రిగిన ఎన్నికలని ఆయన అన్నారుసర్పంచ్ చనిపోతే ఆ కుటుంబంపై కనీసం దయా, జాలి, సానుభూతి లే కుండా అహంకారంతో తెలుగుదేశం పార్టీ పోటీకి ని లబెట్టింది.దమ్ముంటే గెలిపించుకోమని మాజీ ఎమ్మె ల్యే తంగిరాల సౌమ్య సవాల్ స్వీకరించిదమ్ముగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకు న్నాంమన్నారు. మీ అహంకారాన్ని దాచవరం ప్రజలు అణగదొక్కారు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పూర్తి మ ద్దతు ఇచ్చారు అహంకారంతో పోటీకి దింపారు దాచ వరం ప్రజలు మీ అహంకారాన్ని అణగదొక్కారన్నారు

## పాకాలలో బహుజన ఆటో డ్రైవర్ల వర్కర్స్ యూనియన్ ప్రారంభం



తిరుపతి జిల్లా, పాకాల మండలం, ఆగస్టు 20 (ప్రజాపాలన న్యూస్) ఆదివారం పాకాల బస్టాండ్ ఎదురుగా బహుజన ఆటో డ్రైవర్ల వర్కర్స్ యూనియన్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ భవన అధ్యక్షులు. వి ఆనందయ్య .మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ ఎన్నో చట్టాలు చేశాడని వాటిని మనం కాపాడుకోవాలని ఐక్యమత్యంతో కార్మికులు ఉండి సమస్యలు సాధించడానికి కృషి చేయాలని కోరరు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పి నాగరాజు ప్రధాన కార్యదర్శి శేఖర్ మరియు ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులుగా మోహన్, రెడ్డప్ప, శేఖర్, నాగరాజు, కే.గోవర్ధన్, కే రెడ్డప్ప, పి ఆనంద, నూర్ భాషా దేవేంద్ర, ప్రసాద్ మరియు ఆటో సభ్యులు మొదలగువారు పాల్గొన్నారు.

## నేడు గరుడ పంచమి



ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి: నేడు గరుడ పంచమి తిరుమలలో ఆగస్టు 21న గరుడ పంచమి పర్వదినం జరగనుంది. ఈ సందర్భంగా రాత్రి 7 నుండి 9 గంటల వరకు మలయప్ప స్వామివారు తనకు ఇష్ట వాహనమైన గరుడునిపై తిరుమాడ వీధులలో ఊరేగి భక్తులను అనుగ్రహించనున్నారు. ఈ నెలలో స్వామివారు రెండో సారి గరుడ వాహనంపై దర్శనమివ్వనున్నారు. ప్రతి ఏడాదీ తిరుమలలో గరుడ పంచమిని ఘనంగా నిర్వహిస్తారు

## మహాకుమాభిషేకంలో పాల్గొన్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే కుమార్తె పవిత్ర రెడ్డి బియ్యపు



ఏర్పేడు ప్రజాపాలన న్యూస్. ఏర్పేడు మండలం దుర్గి పేరు గ్రామం లో శ్రీశ్రీశ్రీ గణపతి ఆలయ మహాకుమాభిషేకంలో పాల్గొన్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే కుమార్తె పవిత్ర రెడ్డి బియ్యపు. ఈ ఆలయ మహా కుంభాభిషేకం కార్యక్రమంలో దుర్గి పేరు గ్రామ సర్పంచ్ ముని రామి రెడ్డి, మోహన్ రెడ్డి ,భాస్కర్ రెడ్డి ,కేశవులు, కుమార్ రాజా, రాఘవరెడ్డి, పవన యాదవ్, గురునాథం, వైస్ ఎంపీపీ జమ్మల శ్రీనివాస్ యాదవ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఏర్పేడు మండలం కృష్ణం పల్లి గ్రామంలో ముత్యాలమ్మ తల్లి ఆలయ మహాకుమాభిషేకంలో పాల్గొన్న పవిత్ర రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రసాదాలు అర్చన తీర్థం పుచ్చుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేశ్వరి, ముని చంద్ర, చంద్రారెడ్డి ,భాస్కర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాక్సాఫీస్ వద్ద సూపర్ స్ట్రాంగ్ గా "గదర్2"





గదర్ ఏక్ ప్రేమ్ కథ భారీ బ్లాక్ బస్టర్. అందుకే ఈ యాక్షన్ డ్రామా సీక్వెల్ పై విపరీతమైన బజ్ ఉంది. మొదటి రోజు నుండి, సన్నీ డియోల్ నటించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో దూసుకు పోతుంది. ఈ చిత్రం టికెట్ విండోస్ వద్ద శనివారం భారీగా వసూళ్లు రాబట్టింది. శనివారం 31 కోట్ల రూపాయలకి పైగా వసూళ్లను రాబట్టడం జరిగింది.గదర్ 2 ఇప్పుడు హిందీ బెల్ట్‌లో భారీ వసూళ్లతో దూసుకు పోతుంది. అంతేకాక స్ట్రాంగ్ హోల్డ్ ను కనబరుస్తోంది. ఇప్పటి వరకు గదర్ 2 చిత్రం 336 కోట్ల రూపాయల భారీ వసూళ్లను రాబట్టింది. ఈరోజు ఆదివారం కావడంతో ఈ సినిమా భారీగా వసూళ్లు కలెక్ట్ చేస్తుందని, అలాగే ప్రతిష్టాత్మకమైన 400 కోట్ల రూపాయల మార్క్ ని క్రాస్ చేస్తుందని అంచనా వేస్తున్నారు. అనిల్ శర్మ దర్శకత్వం వహించి, నిర్మించిన గదర్ 2 సినిమా లాంగ్ రన్ లో ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాలి.

## 'గాండీవధారి అర్జున'.. బడ్జెట్ కు సెట్టయ్యే బజ్ లేదు




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా నటించిన కొత్త సినిమా 'గాండీ వధారి అర్జున'. స్టైలిష్ ఫిల్మ్ మేకర్ ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహిస్తున్నారు. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపొందించారు. సెన్సార్ పనులు కూడా పూర్తయ్యాయి. మరో ఐదు రోజుల్లో సినిమా రిలీజ్ కానుంది. అయితే ఈ సినిమాపై మొదటి నుంచి అభిమానుల్లో ఆసక్తి నెలకొనే ఉంది. కానీ ఇప్పుడు మాత్రం విడుదల తేదీ దగ్గర పడ్డాక బజ్ కనపడటం లేదు. సినిమా గురించి ఎవరు అంతగా మాట్లాడుకుంటు న్నట్లు అనిపించడం లేదు. ప్రమో షన్స్ పర్వేలేదనిపించేలా జరుగు తున్నప్పటికీ ఓ భారీ బడ్జెట్ సినిమాకు ఉండాల్సిన హైప్ కనపడట్లేదు. ఈ చిత్రాన్ని దాదాపు రూ. 50కోట్లు పెట్టి నిర్మించారని తెలిసింది. భోగవల్లి బాపినీడు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర (ఎస్వీసీసీ) బ్యానర్ పై బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ సినిమాను నిర్మించారు. ఈ బ్యానర్ లో అంతకుముందు వచ్చిన సాయి ధరమ్ తేజ్ 'విరూపాక్ష' కూడా భారీ హిట్ అందుకుంది. కానీ ఇప్పుడు గాండీవధారికి మాత్రం బజ్ కనపడం లేదు. అసలే వరుణ్ భారీ హిట్ అందుకుని చాలా కాలమైంది. చివరిగా ఆయన ఎఫ్ 3తో ఏదో అలా కమర్షియల్ ఫార్మాట్ లో అదేసింది. వచ్చిన కాస్త పాజిటివ్ టాక్ కూడా దర్శకుడు అనిల్ రావిపూడి, వెంకటేశ్ ఖాతాలోకి వెళ్లిపోయింది. పైగా ఈ చిత్రం డైరెక్టర్ ప్రవీణ్ సత్తారు కూడా తన చివరి సినిమా ఘోస్ట్ తో భారీ డిజాస్టర్ ను అందుకున్నారు. కాబట్టి ఈ కొత్త సినిమా రిలీజ్ అవ్వడం అటు వరుణ్ తేజ్ కు ఇటు దర్శకుడికి ఎంతో ముఖ్యం. చూడాలి మరి సినిమా హిట్ అవుతుందో లేదో. కనీసం పెట్టిన బడ్జెట్ అయిన వస్తుందో లేదో.. అసలే ఇప్పటికే మెగా ఫ్యామిలీ నుంచి వచ్చిన మెగాస్టార్ చిరంజీవి భోళాశంకర్ భారీ డిజాస్టర్ ను అందుకోగా, పవన్ కల్యాణ్ బ్రో పర్వాలేదనిపించింది. దీంతో కనీసం వరుణ్ అయినా భారీ హిట్ అందుకోవాలని మెగా ఫ్యాన్స్ కూడా ఆశిస్తున్నారు. ఇకపోతే ఈ సినిమాలో వరుణ్ తేజ్ సరసన 'ఏజెంట్' ఫేమ్, యంగ్ హీరోయిన్ సాక్షి వైద్య నటించింది. మిక్కీ జె. మేయర్ సంగీతం అందించారు. సినిమాలో నాజర్, వినయ్ రాయ్, విమలా రామన్, రోషిణి ప్రకాష్, నరైన్, అభినవ్ గోమఠం, మనీష్ చౌదరి, కల్పలత, రవి వర్మ తదితరులు నటించారు. ముఖేష్ జి ఛాయాగ్రహణం అందించారు.

## రజినీపై పెద్ద ఎత్తున విమర్శలు!



ఇండియన్ సినిమా దగ్గర ఒక బిగ్గెస్ట్ అండ్ ఫ్రైడ్ సూపర్ స్టార్ ఎవరైనా ఉన్నారు అంటే అది సూపర్ స్టార్ రజినీకాంత్ అనే చెప్పాలి. మరి తలైవర్ హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రం "జైలర్" భారీ బ్లాక్ బస్టర్ హిట్ సాధించగా తలైవర్ అయితే ఈ సినిమా రిలీజ్ తోనే హిమాలయాలకు వెళ్లి వచ్చారు.ఇక ఇప్పటికీ ఇండియా వైడ్ గా ఈ చిత్రం థియేటర్స్ లో అదరగొడుతుండగా ఈ గ్యాప్ లో రజినీ చేసిన ఓ షాకింగ్ మూవ్మెంట్ అయితే అందరినీ ఒక్కసారిగా ఆశ్చర్యపరిచింది. అయితే రజినీకాంత్ నటించిన జైలర్ చిత్రాన్ని వీక్షించేందుకు ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ రాగా ఈ సమయంలో రజినీకాంత్ యోగి ఆదిత్యనాథ్ ని కలిశారు. అయితే అలా కలవడంతోనే రజినీ యోగి ఆదిత్యనాథ్ కాళ్ళకి నమస్కారం చేయడం ఆసక్తిగా మారింది. అయితే వయసులో తనకన్నా చాలా చిన్న వయసు ఉన్న ఆదిత్యనాథ్ కి రజినీ కాళ్ళకి నమస్కారం చేయడం ఏంటి అనేది ఒక్కసారిగా ఇప్పుడు షాకింగ్ గా మారింది. దీనితో ఈ అంశం మాత్రం ఫ్యాన్స్ సహా సోషల్ మీడియాలో రజినీపై పెద్ద ఎత్తున విమర్శలు తీసుకొచ్చినట్టు అయ్యింది. మరి రజినీ ఏ ఉద్దేశంతో ఈ పని చేసారో కానీ ఈ అంశం చాలా వరకు తలైవర్ ఫ్యాన్స్ కి కూడా నచ్చలేదు అంటున్నారు.

## భగవంత్ కేసరి.. సౌండ్ స్టార్ట్ అయ్యేది అప్పుడే..



నందమూరి హీరో బాలకృష్ణ నటిస్తున్న తాజా చిత్రం భగవంత్ కేసరి. ఈ మూవీని దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. ఇప్పటికే రెండు వరస హిట్లతో మంచి ఊపు మీద ఉన్న బాలయ్య, ఈ భగవంత్ కేసరితో హ్యాట్రిక్ కొట్టే లక్షణాలు స్పష్టంగా కనపడుతున్నాయి. ఇప్పటికే ఈ మూవీ నుంచి వీడియో రూపంలో చిన్న ట్రీట్ ఇవ్వగా, అది ఫ్యాన్స్ కి మంచి కిక్ ఇచ్చింది. ఇప్పుడు ఈ మూవీ నుంచి మ్యూజికల్ ట్రీట్ అవ్వడానికి రెడీ అవుతున్నారు. ఈ సినిమా ఫస్ట్ సింగిల్ ని తాజాగా చిత్ర బృందం విడుదల చేయాలని అనుకుంటోంది. ఫస్ట్ సింగిల్ సెప్టెంబర్ మొదటి వారంలో విడుదల చేయనున్నారు. దీంతో, ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడు పాటలు వింటామా అని ఎదురు చూస్తున్నారు. అయితే, ఎంతలా ఎదురుచూస్తున్నారో, అదేవిధంగా ఒకింత భయపడుతున్నారు కూడా. దానికి కారణం లేకపోలేదు. మ్యూజిక్ థమన్ అందిస్తున్నాడు. అందుకే ఈ భయమంతా. ఒకప్పుడు టాలీవుడ్ లో సూపర్ హిట్ మ్యూజిక్ ఇచ్చిన థమన్ ఈ మధ్య కాస్త తడపడుతున్నాడు. పవన్, సాయి ధరమ్ తేజ్ ల బ్రో సినిమా మ్యూజిక్ ప్లాప్ అయ్యిందనే చెప్పాలి. ఒక్క పాట కూడా సూపర్ హిట్ కాలేదు. అందుకే, బాలయ్య సినిమా పాటలు ఏం చేస్తాడా అనే ఆందోళన మొదలైంది. ఇప్పుడంతా థమన్ బ్రో చేతిలోనే ఉంది. నిజానికి ఇప్పటి వరకు భగవంత్ కేసరి సినిమాపై చాలా పాజిటివ్ టాక్ ఉంది. బాలయ్య లుక్స్, డైరెక్టర్ అనిల్ రావిపూడి టేకింగ్ పై నమ్మకంతో పాటు, కాజల్, శ్రీలీల కూడా ఈ మూవీకి అదనపు ఆకర్షణగా మారారు. ఇలాంటి సినిమాకి మంచి మ్యూజిక్ పడితే, బొమ్మ బ్లాక్ బస్టర్ అవ్వడం ఖాయం. కానీ, డౌట్ అంతా థమన్ మ్యూజిక్ పైనే ఉంది. మ్యూజిక్ ఎలా ఉంది అనేది తెలియాలంటే, సెప్టెంబర్ 1వ తేదీ వరకు ఆగాల్సిందే. ఇక ఈ సినిమాని షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి, హరీష్ పెద్ది ఈ సినిమాను నిర్మిస్తున్నారు. భారీ యాక్షన్ ఎంటర్‌ట్రైనర్ గా ఈ మూవీ తెరకెక్కనుంది.

## మాళవిక అందాల మాయ.. కనువిందుగా..



మళయాళ బ్యూటీ మాళవిక మోహనన్ రజినీకాంత్ పేట మూవీతో అందరి దృష్టి ఆకర్షించింది. ఆ తర్వాత విజయ్ మాస్టర్ మూవీతో తెలుగు ప్రేక్షకులకు కూడా చేరువైంది. ఈ మూవీ తర్వాత ఆమెకు తెలుగులో కూడా ఆఫర్లు క్యూలు కడుతున్నాయి. ఈ బ్యూటీ ఎలాంటి దుస్తుల్లో అయినా, చూపరులను మెస్మరైజ్ చేయడంలో ముందుంటుంది. కొందరికి చీరలు మాత్రమే సెట్ అవుతాయి, మరి కొందరు ట్రెండీ లుక్ మాత్రమే సూట్ అవుతుంది. కానీ, మాళవిక మోహనన్ మాత్రం అటు చీరల్లోనూ, ఇటు హాట్ డ్రెస్సుల్లోనూ, ట్రెండీ దుస్తుల్లోనూ ఇలా ఏది ధరించినా ఆకట్టుకోగలదు. ఆమె అందం అలాంటిది. తాజాగా స్లీవ్ లెస్ ఫుల్ లెంగ్త్ డ్రెస్ లో కనిపించింది. అయితే, ఆ ఫుల్ లెంగ్త్ డ్రెస్ లోనూ తన థైస్ కనిపించేలా సోకులు ఆరబోయడం విశేషం. ఈ సన్నింగ్స్ లుక్స్ ఇప్పుడు అందరినీ విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ బ్యూటీ సినీ బ్యాగ్రౌండ్ నుంచే ఇండస్ట్రీలోకి వచ్చింది. సినిమాటోగ్రాఫర్ కె యూ మోహనన్ కూతురే ఈ మాళవిక. తండ్రి సినీ ఇండస్ట్రీకి చెందినవారు కావడంతో, ఆమెకు సినిమాల్లోకి అడుగుపెట్టడం సులువైంది. 2013లో కెరీర్ ని మొదలుపెట్టినా, పేట మూవీతోనే అందరూ ఆమెను గుర్తించారు. అంతకముందు మళయాళంతో పాటు, కన్నడలోనూ పలు సినిమాలు చేసింది. ఇప్పుడు తెలుగులోనూ ఆమెకు అవకాశాలు వస్తున్నాయి. తెలుగులో మొదటి మూవీనే ఏకంగా ప్రభాస్ పక్కన నటించే అవకాశం దక్కించుకున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్, మారుతి కాంబినేషన్ లో ఓ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకి రాజా డీలక్స్ అనే పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో నిధి అగర్వాల్ ఒక హీరోయిన్ కాగా, మరో హీరోయిన్ గా మాళవికను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఈ మూవీ క్లిక్ అయితే, మాళవికు తెలుగులో ఇక తిరుగులేనట్లే. ఈ సినిమా షూటింగ్ ఇటీవలే మొదలైంది. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.

## వంద కోట్ల క్లబ్ లోకి "ఓ మై గాడ్ 2"




బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో, అమిత్ రాయ్ రచన, దర్శకత్వం లో తెరకెక్కిన కామెడీ డ్రామా సినిమా ఓ మై గాడ్ 2. ఫస్ట్ పార్ట్ ఓ మై గాడ్ చిత్రం మంచి విజయాన్ని సాధించడం తో ఈ చిత్రం పై రిలీజ్ కి ముందు నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. రిలీజైన తర్వాత ఈ చిత్రం హైప్ కి అనుగుణంగా బాక్సాఫీస్ వద్ద దూసుకు పోతుంది. ఈ చిత్రం తాజాగా వంద కోట్ల రూపాయల క్లబ్ లోకి చేరింది. శనివారం నాడు 10.53 కోట్ల రూపాయల వసూళ్లను రాబట్టిన ఈ సినిమా, మొత్తం 101.6 కోట్ల రూపాయల వసూళ్లను రాబట్టింది. లాంగ్ రన్ లో ఈ సినిమా మరింత వసూళ్లను రాబట్టే అవకాశం ఉంది. పంకజ్ త్రిపాఠి, యామీ గౌతమ్ ఈ సినిమా లో కీలక పాత్రల్లో నటించారు.


### మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

**మీ వార్తకు మీరే యజమాని..!**

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :

1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683


Printed, Published & Owned by: Sajja Dhana[...]no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.